www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
ఆదివారం | 07 | డిసెంబర్ | 2025
పేజీలు : 8

# ఎవ్రీ చైల్డ్ రీడ్స్ రెండవ దశ అమలు



- టీచర్ ఫీడ్ బ్యాక్ మేరకు మెటీరియల్స్ సిద్ధం
- ఎవ్రీ చైల్డ్ రీడ్స్‌పై కలెక్టర్ సమీక్ష

2లో

# రెండు విడతల్లో నాలుగు పంచాయతీలు సిపిఐ కైవసం





-ఐదు ఉప సర్పంచ్‌లు, 30 వార్డుల్లో సిపిఐ సభ్యుల ఏకగ్రీవ ఎన్నిక





**ప్రజాపక్షం/ఖమ్మం :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సిపిఐ శుభారంభం చేసింది. మొదటి, రెండవ విడత పంచాయతీ ఎన్నికల నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం తర్వాత నాలుగు పంచాయతీలలో సిపిఐ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సిపిఐ సర్పంచ్‌లు ఎన్నికైన చోట వార్డులు కూడా ఏకగ్రీవంగా ఎన్నిక కావడం గమనార్హం. తొలి విడత పంచాయతీ ఎన్నికలకు సంబంధించి చింతకాని మండలం రాఘవాపురం గ్రామ పంచాయతీ సర్పంచ్‌గా కాంపల్లి కోటమ్మ ఏకగ్రీవంగా ఎన్నిక కాగా సిపిఐకి చెందిన అబ్బూరి మహేష్ ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కామేపల్లి మండలం ఊటుకూరు గ్రామ పంచాయతీని సిపిఐ కైవసం చేసుకుంది. రెండవ విడత నామినేషన్ల సందర్భంగా సిపిఐకి చెందిన ఈసం హన్మంతరావు ఒక్కరే సర్పంచ్‌గా నామినేషన్ వేయడంతో గ్రామ పంచాయతీలోని 10 వార్డులు కూడా ఏకగ్రీవమయ్యాయి. రెండవ దశ నామినేషన్ల ఉపసంహరణ ఘట్టం శనివారంతో ముగియగా ఖమ్మం రూరల్ మండలంలోని రెండు గ్రామ పంచాయతీలను సిపిఐ అభ్యర్థులు ఏకగ్రీవంగా గెలుచుకున్నారు. ఖమ్మం రూరల్ మండలం

మిగతా 2లో..

# ఘనంగా గుమ్మడి నర్సయ్య బయోపిక్ సినిమా ప్రారంభం



- సినిమా ప్రజా ప్రతినిధుల్లో మార్పు తెస్తుంది: మంత్రి కోమటిరెడ్డి
- కమ్యూనిస్టులకే ఆదర్శ జీవితం సాధ్యం : ఎంఎల్ఎ కూనంనేని

**ప్రజాపక్షం/పాల్వంచ :** పాల్వంచ వాసి నల్లా సురేష్ నిర్మాతగా ప్రవల్లిక ఆర్ట్ క్రియేషన్ ఆధ్వర్యంలో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ కథానాయకుడిగా, దర్శకుడు పరమేశ్వర్ సారద్యంలో పానిండియా స్థాయిలో నిర్మిస్తున్న ఇల్లందు నియోజకవర్గం నుండి ఐదుసార్లు ఎన్నికైన మాజీ ఎంఎల్ఏ గుమ్మడి నరసయ్య బయోపిక్ సినిమా షూటింగ్ పాల్వంచలో శనివారం మొదలైనది. పాల్వంచకు చేరుకున్న మంత్రి వెంకటరెడ్డి, కథానాయకుడు శివరాజ్‌కుమార్, గుమ్మడి నరసయ్యలు పెద్దమ్మతల్లి ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం హెచ్ కన్వెన్షన్ హాల్‌కు చేరుకొని సినిమా పూజా కార్యక్రమాలను నిర్వహించి క్లాప్‌కొట్టి షూటింగ్‌ను లాంఛనంగా

మిగతా 2లో..

# సమష్టి కృషితో విజయం తథ్యం

-ఎన్నికల ప్రచారంలో మాజీ మంత్రి పువ్వాడ




**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సమష్టిగా పనిచేస్తే విజయం తథ్యమని మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. శనివారం రఘునాథపాలెం మండలంలో పలు గ్రామాల్లో బిఆర్ఎస్ తరుపున గ్రామ పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేస్తున్న అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు గ్రామాల్లో జరిగిన సభలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ మాట్లాడుతూ ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్న గ్రామాల్లో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని తెలిపారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో పదేళ్ళ పల్లెల్లో జరిగిన అభివృద్ధి ప్రజల ముంగిట ఉందన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక వసతుల కల్పనకు పెద్దపీట వేసినట్లు తెలిపారు. తండాలను గ్రామ పంచాయతీలుగా తీర్చిదిద్ది గిరిజనులే పాలన సాగించుకునేలా ఏర్పాటు చేశామన్నారు. వందల కోట్ల రూపాయల నిధులు తీసుకు వచ్చి రఘునాథపాలెం మండల అభివృద్ధికి కృషి చేశామని తెలిపారు. గ్రామాల్లో మట్టి రోడ్లు లేకుండా అన్ని రహదారులను సిసి రోడ్లుగా తీర్చిదిద్దామని తెలిపారు. గత ఎన్నికల్లో ఆరు గ్యారెంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ హామీలను విస్మరించి పాలన సాగిస్తుందన్నారు. పించన్ల పెంపు, మహిళలకు

మిగతా 2లో..

# పరారీలో పోట్రు బ్రదర్స్

- కాల్ సెంటర్ పేరుతో మోసం
- ఆస్ట్రేలియా వారిని ముంచి.. అందిన కాడికి దోచి...
- రూ. 90 నుండి 100 కోట్ల దందా
- వారం రోజులుగా పోట్రు బ్రదర్స్, బంధువులు, స్నేహితులు నివాసాల్లో తనిఖీలు



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** అడ్డగోలుగా అందిన కాడికి దోచారు, తాము చేసేది ఎవరూ చూడరులే, ఎవరికి తెలియదలే అనుకున్నారు. కాలం గిర్రున తిరిగింది, పాపం పండింది, బండారం బట్టబయలైంది. కల్లూరు మండలం ఎర్రబోయినపల్లిలో గత కొన్ని నెలలుగా తమదే హవా అన్నట్లు కాలర్ ఎగరేసిన పోట్రు బ్రదర్స్ నేడు పరుగు లంకించుకున్నారు. వివరాల్లోకెళ్ళితే... ఖమ్మం జిల్లా సత్తుపల్లి నియోజకవర్గం కల్లూరు మండలం ఎర్రబోయినపల్లికి చెందిన పోట్రు ప్రవీణ్, ప్రకాష్ లు కష్టపడకుండా, కాలర్ నలగకుండా, డబ్బు సంపాదనే ద్యేయంగా వైట్ కాలర్ నేరాలకు తెరలేపారు. వైట్ కాలర్ నేరాలకు అనువుగా ఉండేందుకు హైద్రాబాద్ లోని మాదాపూర్ లో అయ్యప్ప సొసైటీలో రిట్జ్ ఐటీ సొల్యూషన్స్ పేరు తో 2024లో కాల్ సెంటర్ ను ప్రారంభించి, కాల్ సెంటర్ బాధ్యతలను వారి కల్లూరు మండలం, లింగాల గ్రామానికి చెందిన యేపూరి గణేష్ (టెలికాలర్), వేంసూరు మండలం లింగపాలెం గ్రామానికి చెందిన మోరంపూడి చెన్నకేశవ (26) లకు అప్పగించారు. ఇక్కడి నుండి పని ప్రారంభించి ఈజీ మనికోసం ఆస్ట్రేలియా పౌరులకు నకిలీ ఈమెయిల్స్ పంపి వారి కంప్యూటర్లను తమ ఆధీనంలోకి తీసుకుని, మీ కంప్యూటర్లు హ్యాక్ ఆయ్యాయని వారిని నమ్మించి సమస్య పరిష్కారం కోసం కస్టమర్ కేర్ ని సంప్రదించాలని ఫోన్ నెంబర్ ఇచ్చేవారు. అనంతరం వారి నుండి ఫోన్ రాగానే సమస్య పరిష్కారం నేపంతో ఎనీడెస్క్ సాఫ్ట్వేర్ ద్వారా వారి కంప్యూటర్లను ఆధీనంలోకి తీసుకొని వారి బ్యాంకు ఖాతా, తదితర వివరాలు సేకరించే వారు. బ్యాంకు ఆన్లైన్ లాగిన్ ఐడీలు సేకరించి వారి ఖాతా నుంచి డబ్బులను బదిలీ చేసుకునే వారు. ఆ డబ్బును బదిలీ చేసుకునేందుకు ఆస్ట్రేలియాలో ఉంటూ చదువుకునే విద్యార్థుల ఖాతాలను ఉపయోగించుకునే వారు, అందుకు విద్యార్థులను నమ్మించి వారికి కొంత మొత్తంలో కమిషన్ ఇచ్చే

మిగతా 2లో..

## రెండు విడతల్లో
# నాలుగు పంచాయతీలు సిపిఐ కైవసం

(మొదటిపేజీ తరువాయి)
పల్లె గూడెంలో సిపిఐకి చెందిన చుందూరి సృజన సర్పంచ్ అభ్యర్థిగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. దారెడు గ్రామ పంచాయతీని వరుసగా సిపిఐ ఐదవ సారి కైవసం చేసుకుంది. గతంలో వరుసగా నాలుగు సార్లు సిపిఐ అభ్యర్థులు విజయం సాధించగా ఈ దఫా ఎన్నికల్లో సిపిఐకి చెందిన బత్తుల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఇక్కడ వార్డులు కూడా ఏకగ్రీవమయ్యాయి. కూసుమంచి మండలంలోని లాల్ సింగ్ తండాలో సిపిఐ అభ్యర్థి ఉప సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. తిరుమలాయపాలెం మండలం ఎర్రగడ్డలో సిపిఐకి చెందిన అభ్యర్థి ఉప సర్పంచ్‌గా ఎన్నికయ్యారు. ఏకగ్రీవంగా ఎన్నికైన పంచాయతీలను నాలుగు గ్రామ పంచాయతీ సర్పంచ్‌లు, ఐదు ఉప సర్పంచ్‌లను సిపిఐ ఏకగ్రీవంగా గెలుచుకోగా ఇప్పటికే 30 వార్డుల్లో సిపిఐకి చెందిన వారు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వివిధ వార్డుల్లో ఒక్కొక్కరు నామినేషన్ వేయడంతో అభ్యర్థుల ఎన్నిక ఏకగ్రీవమైంది. సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ మౌలానా, జిల్లా కార్యదర్శి దండి సురేష్, సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్‌రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, ఏపూరి లతాదేవి, జిల్లా కార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్ తదితరులు ఎన్నికైన వారిని అభినందించారు. ఈ సందర్భంగా బాగం హేమంతరావు మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి కోసం నిజాయితీతో కూడిన పరిపాలన కోసం సిపిఐ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రస్తుత ఎన్నికల్లో బరిలో ఉన్న సిపిఐ అభ్యర్థులకు ఆయా గ్రామ పంచాయతీల ప్రజలు తోడ్పాటునందించాలని ఆయన కోరారు.గ్రామ పంచాయతీ ఎన్నికల్లో విచ్చలవిడిగా ఖర్చు చేస్తున్నప్పటికి ప్రజలు సిపిఐ అభ్యర్థులకు అపూర్వ మద్దతునిస్తున్నారన్నారు. సిపిఐ అభ్యర్థులకు మద్దతునిస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు హేమంతరావు తెలిపారు. సిపిఐ, సిపిఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు.

# ఘనంగా గుమ్మడి నర్సయ్య బయోపిక్ సినిమా ప్రారంభం

(మొదటిపేజీ తరువాయి)


ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో రాష్ట్రమంత్రి కోమటి వెంకటరెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ నుండి ఐదుసార్లు ఎంఎల్‌ఏగా గెలిచి సాధారణ జీవితం గడుపుతున్న గుమ్మడి నర్సయ్య జీవిత చరిత్ర ఆధారంగా నిర్మిస్తున్న గుమ్మడి నరసయ్య సినిమా విజయవంతం కావాలని ఆకాంక్షించారు. దేశంలో ఒక్కసారి ప్రజా ప్రతినిధిగా ఎన్నికైన వారు కోట్లకు పడగలెత్తుతున్నారని, కానీ గుమ్మడి నర్సయ్య ఎపుడూ ప్రజల మనిషిగానే ఉన్నారని, పేద ప్రజల సమస్యల పరిష్కారానికి నిస్వార్థంగా అనునిత్యం పోటుపడుతుంటారని అన్నారు. అవినీతికి, ఆడంబరాలకు, ఆర్భాటాలకు దూరంగా సాదాసీదాగా ఉంటున్నారని అన్నారు. నాడు, నేడు ఆయన వాహనం సైకిల్ మాత్రమే అన్నారు. వారి వారసత్వంగా వచ్చిన భూమిమి సాగుచేసుకొని జీవనం సాగిస్తున్న గుమ్మడి నరసయ్య ఆదర్శ నాయకుడన్నారు. అందుకే ఆయన ప్రజల మనిషిగా నిలబడ్డారని కొనియాడారు. వారి జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కుతున్న సినిమా నేటి తరం నాయకుల్లో మార్పు తెస్తుందని ఆకాంక్షించారు.

**- సాధారణ జీవితం కమ్యూనిస్టుకే సాధ్యం :**

అపుడు, ఇప్పుడూ, ఎల్లప్పుడూ కమ్యూనిస్టు నాయకులకు మాత్రమే సాధారణ జీవితం సాధ్యమని ఎంఎల్‌ఏ కూనంనేని సాంబశివరావు అన్నారు. కమ్యూనిస్టులు ఉన్నత విలువలు పాటిస్తారని అన్నారు. మాజీ ఎంఎల్‌ఏ గుమ్మడి నరసయ్య జీవిత చరిత్ర ఆధారంగా తెరకెక్కిస్తున్న సినిమా నిర్మాత పాల్వంచకు చెందిన నల్లా సురేష్‌రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఐదు సార్లు ఎంఎల్‌ఏగా ఎన్నికైన గుమ్మడి నరసయ్య సామాన్యుల్లో సామాన్యుడిగా తన జీవితాన్ని గడుపుతున్నారని అన్నారు. అదేవిధంగా ఆయన కమ్యూనిస్టు పార్టీకి చెందిన వాడు కాబట్టి ఉన్నత విలువలలను కలిగి ఉన్నారన్నారు.కమ్యూనిజం ఎపుడూ మనుషులను మహోన్నతులుగా తయారు చేసే సిద్ధాంతమన్నారు. ఏ కమ్యూనిస్టు నాయకుడిని తీసుకొన్నా సరే వారి జీవితాలు సాధారణంగా, ఆదర్శంగా ఉన్నాయని తెలిపారు. ప్రజా పోరాటంలో మరణించిన హిమ్మా తంబాల కేశవరావు, సుధాకర్‌రెడ్డి సీతారాం ఏచూరిలు ఇలా చాలా మంది నాయకులు వేల లక్షల ప్రజల అభిమానం చూరగొన్న వారు కేవలం కమ్యూనిస్టులేనన్నారు. కమ్యూనిజం ఎక్కడుందని అడిగితే గుమ్మడి నరసయ్య నిదర్శనమన్నారు. కమ్యూనిస్టు కాబట్టే అందరికి ఆదర్శంగా ఉండగలుగుతున్నాడని పేర్కొన్నారు. తమిళనాడు లోఅగ్ర కథానాయకుడు గుమ్మడి నరసయ్య జీవిత చరిత్ర సినిమాలో నటించడం శుభ పరిణామమన్నారు. ఈ సినిమా రానున్న తరాలకు, నాయకులకు స్ఫూర్తిదాయకంగా ఉండాలని ఆకాంక్షించారు. అశ్వారావుపేట, ఇల్లందు, పినపాక ఎంఎల్‌ఏలు జారె ఆదినారాయణ, కోరం కనకయ్య, పాయం వెంకటేశ్వర్లు, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్‌కే. సాబీర్ పాషా, జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత, మల్లు నందిని, టిపిసిసి జనరల్ సెక్రటరి నాగా సీతారాములు, కోనేరు చిన్ని తదితరులు పాల్గొన్నారు.

# పరారీలో పోట్రు బ్రదర్స్

(మొదటిపేజీ తరువాయి)
వారని పోలీసులు తెలిపారు. ఈ రకంగా మళ్లించిన డబ్బును హవాలా, క్రిప్టో కరెన్సీ తదితర మార్గాలకు తరలించి అక్కడి నుండి తీసుకుంటున్నట్లు పోలీసులు గుర్తించారు. ఆస్ట్రేలియాలోని భారతీయుల 45 ఖాతాలు వాడుకుంటున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. నిందితులు ఆస్ట్రేలియన్ల ఖాతా నుంచి రూ.8 నుంచి రూ.పది కోట్ల వరకూ ఇలా సుమారు మొత్తం రూ. 90 నుండి రూ.100 కోట్లు బదిలీ చేసుకున్నారని పోలీసులు గుర్తించినట్లు సమాచారం. పోట్రు బ్రదర్స్ దందాపై నమ్మదగిన సమాచారం అందుకున్న సైబర్ క్రైం పోలీసులు రంగంలోకి దిగి దర్యాప్తు ప్రారంభించగా విస్తు పోయే నిజాలు బయటపడటంతో అవాక్కయ్యారు. ఈ ఘటనలో మొత్తం తొమ్మిది మందిని అరెస్టు చేశారు. అరెస్టైన వారిలో కల్లూరు, వేంసూరు మం డలాలకు చెందిన ఒక్కొక్కరు ఉన్నారు. కాల్ సెంటర్లో పని చేస్తున్న మిగిలిన ఏడుగురు కోల్‌కత్తాకు చెందిన వారున్నారు. కేసు దర్యాప్తులో భాగంగా కల్లూరు మండ లం ఎర్రబోయినపల్లిలోని ప్రవీణ్ ఇంటిలో సైబ ర్ క్రైం పోలీసులు సోదాలు చేశారు. విషయం ముందుగానే పసిగట్టిన పోట్రు బ్రదర్స్ పరారయ్యారు. సోదాల సంద ర్భంగా ఇంటిలో ఉన్న ల్యాప్‌టాప్ సీజ్ చేశారు పోలీసులు.

**సర్పంచ్ పదవి కోసం బెదిరించి దొరికిపోయారు..**

బ్రదర్స్ లో ఒకరు సర్పంచ్ పదవికి పోటీ చేసేందుకు రంగం సిద్ధం చేసుకున్నారు. తనను స ర్పంచ్ గా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లైతే గ్రామాభివృద్ధికి రూ.కోటి ఇస్తానని గ్రామస్థులకు బంపర్ ఆఫర్ ఇచ్చినట్లు ప్రచారం. ఈ ఆఫర్ ఇచ్చిన కొద్దిగంటల్లోనే సైబర్ పోలీసులు రంగప్రవేశం చేయటంతో కథ అడ్డం తిరిగి గుట్టురట్టైంది.

**పోలీసుల మోహరింపు...**

పోట్రు బ్రదర్స్ కోసం లింగాల, ఎర్రబోయినపల్లి లలో సైబర్ క్రైమ్ పోలీసులు మోహరించినట్లు తెలుస్తుంది. ప్రధాన నిందితులు గ్రామానికి చెందిన వారు కావడంతో వారికోసం రెండు గ్రామాలలో సైబర్ క్రైమ్ పోలీసులు మోహరించటంతో పోట్రు ప్రవీణ్, ప్రకాష్ లు పరారు కావటంతో వీరికి జామీను ఇచ్చి స్టేషన్ బెయిల్ పై బయటకు తెచ్చేందుకు సిద్ధమైన వారిని సైబర్ క్రైం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గతంలో వీరికి సహకరించిన వారిని, వీరికి ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారి పూర్తి వివరాలను పోలీసులు సేకరించినట్లు సమాచారం. ఒక ప్రధాన పార్టీకి నాయకత్వం వహిస్తున్న పోట్రు కుటుంబం సైబర్ క్రైమ్ లో ప్రధాన నిందితులుగా మారటంతో వీరి కుటుంబం గురించి ప్రజలు తీవ్రంగా చర్చించుకుంటున్నారు. ప్రస్తుతం కుటుంబం చిక్కుల్లో పడింది. రాజకీయపరంగా కూడా వెనుకబాటుతనం పడుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో పోట్రు కుటుంబం తరపున ఓ నామినేషన్ వేసి బరిలో ఉన్నారు.

# ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ రెండవ దశ అమలు

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : పిల్లల పఠన సామర్థ్యం పెంపుకు ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం రెండవ దశ అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తెలిపారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో శనివారం కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విద్యాశాఖాధికారులు, హెడ్ మాస్టర్లు, పాఠశాల సిబ్బందితో ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై సమీక్షించి దిశా నిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం మొదటి దశను విజయవంతంగా అమలు చేసిన ఉపాధ్యాయులకు, పాఠశాల సిబ్బందికి అభినందనలు తెలిపారు. రెండవ దశ ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమంపై ఉపాధ్యాయులు అందించిన ఫీడ్ బ్యాక్ ప్రకారం కార్యాచరణ సిద్ధం చేశామన్నారు. రెండవ దశలో పిల్లల కోసం రెండు రకాల స్టడీ మెటీరియల్ సిద్ధం చేశామని, వెనకబడిన విద్యార్థులకు బేసిక్స్ మరింత బలోపేతం చేసేలా మెటీరియల్, మంచి ప్రగతి సాధించిన విద్యార్థులకు వైవిధ్యమైన పదాలతో కూడిన మెటీరియల్ తయారు చేశామన్నారు. ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం ప్రారంభించిన మొదటి వారం 11 శాతం విద్యార్థులు మాత్రమే వ్యాఖ్యలు చదివే సామర్థ్యంతో ఉన్నారని ఇప్పుడు 36 శాతానికి చేరిందన్నారు. రెండవ దశ కార్యక్రమం అమలులో పదాలు చదివే సామర్థ్యం ఉన్న పిల్లలు వ్యాఖ్యలు చదివేలా, అక్షరాలను చదివే పిల్లలు పదాలు చదివేలా సామర్థ్యం పెంపుకు కృషి చేయాలన్నారు. ప్రతి రోజు ఒక గంట సమయం ఎఫ్రీ చైల్డ్ రీడ్స్ కార్యక్రమం పాఠశాలల్లో రీడింగ్ కోసం కేటాయించాలన్నారు. ప్రతి అక్షరం ఏ సౌండ్ చేస్తుందో తెలియజేయాలన్నారు. మండల విద్యాశాఖాధికారులు ఈ కార్యక్రమానికి సంబంధించి రెగ్యులర్‌గా మానిటరింగ్ చేస్తూ సరైన ఫలితాలు అందేలా చూడాలన్నారు. ప్రతి బుధవారం విద్యార్థి రీడింగ్ స్కిల్స్ ఏ స్థాయిలో ఉన్నాయో యాప్‌లో అప్‌డేట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఈవో చైతన్య జైని, ప్లానింగ్ కో ఆర్డినేటర్ సిహెచ్ రామకృష్ణ, సిఎంవో ప్రవీణ్, కాంప్లెక్స్ హెచ్‌ఎంలు, ఆర్‌పిలు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సమష్టి కృషితో విజయం తథ్యం

(మొదటిపేజీ తరువాయి)

రూ. 2500, స్కూటీలు, తులం బంగారం వంటి హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఏ గ్రామంలోనూ రుణమాఫీ సక్రమంగా జరగలేదన్నారు. ఓట్లు ఉంటేనే కాంగ్రెస్ ప్రభుత్వానికి రైతు భరోసా గుర్తుకు వస్తుందన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఎరువుల కోసం ఎప్పుడు రైతులు ఇబ్బందులు పడలేదన్నారు. అధికారాన్ని కాదు అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు అజ్మీర వీరునాయక్, సుడా మాజీ చైర్మన్ బచ్చు విజయ్‌కుమార్, ఆయా గ్రామాల నాయకులు తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పంగిడి గ్రామంలో బిఆర్ఎస్ బలపర్చిన సిపిఐ అభ్యర్థి విజయాన్ని కాంక్షిస్తూ మాజీ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ లు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమన్వయంతో కలిసి కట్టుగా పని చేస్తే గెలుపు సాధ్యమన్నారు. ఇంటింటికి వెళ్లి విస్తృత ప్రచారం నిర్వహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఎస్‌కె జానిమియా, పగడాల మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డుల సేవలు కీలకం


ప్రజాపక్షం/ఖమ్మం క్రైం : పోలీసుశాఖలో హోంగార్డుల సేవలు కీలకమని పోలీసుకమిషనర్ సునీల్‌దత్ అన్నారు. హోంగార్డు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శనివారం స్థానిక పోలీసు హెడ్‌కోటర్స్‌లోని పోలీసు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సిపి పాల్గొని మాట్లాడారు. ముందుగా కేక్‌కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. విధినిర్వహణలో హోంగార్డుల సేవలు అభినందనీయమని వారు పోలీసుశాఖకు అందిస్తున్న సేవలను కొనియాడారు. ప్రతిభ చూపిన హోంగార్డులకు ప్రశంస పత్రాలు అందజేశారు. క్రమశిక్షణతో మెలుగుతూ పోలీసుల ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వహించాలని సిపి సూచించారు. హోంగార్డుల సంక్షేమానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డిసిపి కుమారస్వామి, ఎస్‌బి ఏసిపి మహేష్, సిఐ రాజిరెడ్డి, ఏఆర్ ఏసిపిలు సుశీల్‌సింగ్, నర్సయ్య, ఆర్‌ఐ సురేష్, కామరాజు, సాంబశివరావు, నాగుల్‌మీరా, హోంగార్డు సంక్షేమ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హోంగార్డ్స్ 63వ రైసింగ్ డే


ప్రజాపక్షం/సత్తుపల్లి: మండల పరిధిలోని గంగారం 15వ బెటాలియన్ లోని పెరేడ్ గ్రౌండ్ నందు ఘనంగా హోంగార్డ్స్ 63వ రైసింగ్ డే ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైసింగ్ పరేడ్ నిర్వహించి, హోంగార్డ్స్ నుంచి గౌరవ వందనాన్ని బెటాలియన్ కమాండెంట్ ఎన్. పెద్దబాబు స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ హోంగార్డ్ వ్యవస్థ పోలీసు శాఖలో అంతర్ భాగమేనన్నారు. అనంతరం బెటాలియంలో నిర్వహించినటువంటి స్పోర్ట్స్ లో గెలుపొందిన వారికి మెడల్స్ తో సత్కరించారు. విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన సిబ్బందికి ప్రశంసాపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కమాండెంట్ ఎ. అంజయ్య, ఆర్ ఐ లు, ఆర్ యస్ ఐ లు ఇతర పోలీసు అధికారులు, హోంగార్డ్ ఆఫీసర్స్ పాల్గొన్నారు.

# నినాదంగానే మిగులుతున్న ప్లాస్టిక్ నిషేధం

**-సిపిఐ కార్పోరేటర్ బిజి క్లెమెంట్**



**ప్రజాపక్షం/ ఖమ్మం :** నగరంలో ప్లాస్టిక్ నిషేధం నినాదంగానే మిగులుతుందని సిపిఐ కార్పోరేటర్ బిజి క్లెమెంట్ తెలిపారు. కార్పోరేషన్‌లో ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించి సరైన కార్యాచరణ లేదని గుర్తుకొచ్చినప్పుడల్లా ప్రకటనలు చేయడం ఆ తర్వాత మరిచిపోవడం అలవాటుగా మారిందని ఆయన తెలిపారు. ఈ మేరకు క్లెమెంట్ శనివారం పత్రికలకు ఒక ప్రకటన విడుదల చేశారు. ఖమ్మం నగరాన్ని ప్లాస్టిక్ రహిత నగరంగా మార్చాలని పాలక వర్గం పలు నగరాలను సందర్శించడం జరిగిందని కానీ ఆచరణలో లోటుపాట్లు ఎదురవుతున్నాయన్నారు. పాలక వర్గ సమావేశంలో ప్లాస్టిక్ నిషేధంపై మాట్లాడుతున్నప్పుడు నగరంలో ప్లాస్టిక్ నిషేధం సాధ్యం కాదని పాలక వర్గానికి చెందిన కొందరు కార్పోరేటర్లే వ్యాఖ్యానిస్తున్నారని ఆ తర్వాత ప్లాస్టిక్ నిషేధం గురించి మాట్లాడుతూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆయన ఆరోపించారు. ప్లాస్టిక్ వాడకం వల్ల జరిగే నష్టాలను ప్రజలకు వివరించడంతో పాటు వ్యాపార వర్గాలకు, ప్లాస్టిక్ వినియోగదారులకు ప్లాస్టిక్ అనార్థాలపై అవగాహన కలిగించాలని క్లెమెంట్ కోరారు. పాలక వర్గ సమావేశంలో ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించి సరైన కార్యాచరణ తీసుకోవాలని తీసుకున్న నిర్ణయాలను అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్లాస్టిక్ కవర్లను, వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయడం వల్ల పారిశుధ్యానికి ఇబ్బంది కలగడంతో పాటు నీటి పైపుల్లో చేరి నీటి సరఫరాకు అడ్డంకిగా తయారవుతున్నాయన్నారు. మొత్తంగా పాలక వర్గం ప్లాస్టిక్ నిషేధానికి సంబంధించి సమావేశం ఏర్పాటు చేసి నిర్ణీత గడువు విధించి నగరంలో ప్లాస్టిక్‌ను నిషేధించాలని క్లెమెంట్ కోరారు.

# సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**వైరా ఇంచార్జ్ ఏసిపి వసుంధర యాదవ్**







**ప్రజాపక్షం/వైరా:** వైరా ఇంచార్జ్ ఏసిపి వసుంధర యాదవ్ శనివారం వైరాలో ఆర్‌టిసి బస్టాండ్‌ను పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లో బస్సుల లోపలికి ఎక్కిన వసుఃధర యాదవ్ బస్సుల్లోనే ప్రయాణీకుల వద్ద ఉన్న బ్యాగులను లగేజీలను పరిశీలించి బస్టాండ్ లోపల ప్రయాణీకుల వద్ద ఉన్న లగేజీలను కూడా పోలీస్ సిబ్బంది క్షుణ్ణంగా తనిఖీ చేయించారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లో ఏర్పాట్లను గురించి ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతర వసుంధర యాదవ్ మాట్లాడుతూ బస్టాండ్ ఆవరణలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలని బస్సు ఎక్కేటప్పుడు దిగేటప్పుడు ప్రయాణీకులు కనపడాలని బస్టాండ్‌లో ప్రత్యేకంగా మెగా ఏర్పాటు చేయాలని, మహిళల, విద్యార్థుల పట్ల అసభ్యంగా ప్రవర్తించిన వారిపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, బస్టాండ్ ప్రాంతంలో విద్యార్థుల పట్ల ఆకతాయిల ఇబ్బదులు లేకుండా చూడాలని, వారి వివరాలు సిసి కెమెరాలు చుట్టుప్రక్కల ఉండాలని అన్నారు. ఈ సందర్భంగా బస్టాండ్‌లో ప్రయాణీకుల చేత సైబర్ సైట్స్ ఓపెన్ చేయమని, సైబర్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషి చేద్దామని ప్రతిజ్ఞతో తెలిపారు. అనుమానిత కాల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, మీకు వచ్చిన సైబర్ లింక్‌లను ఓపెన్ చేయకండి ఇబ్బందుల్లో పడకండి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైరా సిఐ ప్రసాద్, ఎస్సై పి.రామారావు, రెండో ఎస్సై పవన్, పలువురు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సిపిఐ బలపరిచిన అభ్యర్ధులను గెలిపించండి



**ప్రజాపక్షం/బోనకల్:** ముష్టికుంట్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో సిపిఐ బలపరిచిన సర్పంచ్, వార్డు సభ్యులను గెలిపించాలని సిపిఐ శ్రేణులు ఇంటింటి ప్రచారం శనివారం నిర్వహించారు. కాంగ్రెస్, టిడిపి, బిజెపి, వైఎస్సార్ సిపి, జనసేన పార్టీలు బలపరిచిన సిపిఐ 5వ వార్డు అభ్యర్థి షేక్ మీరాసాహెబ్ ఓటర్లను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా సిపిఐ అభ్యర్థి మీరాసాహెబ్ మాట్లాడుతూ ఐదవ వార్డులో అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, ప్రతి సమస్యను పరిష్కరించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. రాజకీయాలకు అతీతంగా వార్డులో మౌళిక వసతుల కల్పన చేస్తానని వార్డు ఓటర్లకు హామీ ఇచ్చారు. ప్రతి కుటుంబంలోని సభ్యుడుగా ఉంటూ అన్ని వేళలా వార్డు అభివృద్ధి పనిచేస్తానని తెలిపాడు. వార్డు ప్రజలు తనను ఆశ్వీరదించాలని, సిపిఐ అభ్యర్థిగా తాను ప్రజా సమస్యల పరిష్కారానికి ముందుటానని, కావునా వార్డు ప్రజలు గ్యాస్‌పోయి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు ఆకెన పవన్, శాఖ కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశ్వర్లు, ఏఐకెఎస్ మండల అధ్యక్షులు కొంగర భాస్కరరావు, సీనియర్ నాయకులు బోయినపల్లి బసవయ్య, కాంగ్రెస్ నాయకులు చిట్టెంశెట్టి మురళి, షేక్ జానీ, కొమ్మినేని రామారావు పాల్గొన్నారు.

# విద్యార్థుల సృజనాత్మకతను వెలికి తీసేందుకే సైన్స్‌ఎక్స్‌ఫో

**- మధిర టౌన్ సిఐ రమేష్**





**ప్రజాపక్షం/ మధిర :** విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, నైపుణ్యాన్ని వెలికి తీసేందుకు సైన్స్‌ఎక్స్‌ఫో కార్యక్రమం ఎంతో దోహదపడుతుందని మధిర సిఐ రమేష్ అన్నారు. శనివారం మధిర పట్టణంలోని సెయింట్ ఫ్రాన్సిస్ హైస్కూల్ నందు ఎఐ రోబిటిక్స్ సైన్స్ ఎక్స్‌ఫో 2025 కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ ముఖ్యఅతిథిగా హాజరై రిబ్బన్‌కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేటి సమాజంలోని మానవుని జీవితాన్ని సురక్షితంగా, వేగవంతంగా, సౌకర్యవంతంగా మెరుగైన నాణ్యతతో మార్చేందుకు ఎఐరోబోటిక్స్ వంటి శక్తివంతమైన టెక్నాలజీ ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. విద్యార్థులు ఎఐరోబోటిక్స్ టెక్నాలజీపై అవగాహన కలిగి ఉండాలన్నారు. హైస్కూల్ కరస్పాండెంట్ సిస్టర్ మేరి థామస్, ప్రిన్సిపాల్ సిస్టర్ ఆన్‌బేబి మాట్లాడుతూ ఎఐ రోబోటిక్స్ టెక్నాలజీ విద్యారంగంలో పారిశ్రామిక రంగంలో చాలా మార్పులు తీసుకొస్తాయని, భవిష్యత్‌లో ఎఐరోబోటిక్స్‌లో ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయన్నారు. ముందుగా విద్యార్థులచే తయారుచేసిన రోబో ద్వారా ముఖ్యఅతిథులుగా పుష్పగుచ్చాలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలోఉపాధ్యాయునీ,ఉపాధ్యాయులు,ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

# స్వామి వారి పుష్పాభిషేకంలో పాల్గొనటం మా అదృష్టం



**ప్రజాపక్షం/ మధిర :** మండల కాలం దీక్ష తీసుకుని ఇరుముడితో మధిర నుండి శబరి మలై అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లిన ఆర్ ఎస్ సిండికేట్ బృందం కేరళలోని శ్రీ స్వామి అయ్యప్ప దేవాలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా సన్నిధానంలో పుష్పాభిషేకంనిర్వహించగా ఆర్ఎస్ సిండికేట్ బృందం పాల్గొన్నారు. మధిర సొసైటీ చైర్మన్ బిక్కి కృష్ణప్రసాద్ స్వామి మాట్లాడుతూ శబరిమలైలో వివిధ రాష్ట్రాల నుండి స్వామి వారిని రోజుకు సుమారు 80వేలమంది మాలధారులు నిత్యం దర్శించుకుంటున్నారని, 5సెకండ్ల దర్శనం దొరకడం చాలా కష్టంగా ఉన్న ఈ రోజుల్లో స్వామి సన్నిధానం ముందు నిల్చొని 5నిమిషాల పాటు స్వామి వారికి నిర్వహించే పుష్పాభిషేకం తిలకించే భాగ్యం దక్కటం మా సభ్యులందరి అదృష్టమని అన్నారు. ఈ ప్రత్యేక దర్శనానికి ముందుగా ప్రణాళికలు వేసిన గురుస్వాములు రంగిశెట్టి శ్రీనివాసరావుస్వామి, బొల్లు నరేంద్రకుమార్ స్వామికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ సిండికేట్ సభ్యులు విష్ణుమాధవ్‌స్వామి, రాయల నరేష్ స్వామి, చుక్కా రాంబాబు స్వామి, లావూరి వెంకట్‌స్వామి, గొల్లపల్లి శ్రీనివాసాచారిస్వామి, సాయి వెంకటకృష్ణ, సమీర్ స్వామి, పల్లపోతు భార్గవ్ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ నాయకులు దర్శి ఏలయ్య మృతి



**ప్రజాపక్షం/ మధిర :** మధిర మండలం వంగవీడు ఎస్సీకాలనీకి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు దర్శి ఏలయ్య(65) అనారోగ్యంతో బాధపడుతూ శనివారం మృతి చెందారు. ఈ మృతి వార్త తెలుసుకున్న ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం ఆయన భౌతికకాయాన్ని సందర్శించి పార్టీ జెండా కప్పి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబసభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఏలయ్య మృతి పార్టీకి తీరని లోటని ఈ సందర్భంగా రామనాథం అన్నారు. నివాళులర్పించిన వారిలో ఖమ్మం జిల్లా టిడిపి మాజీ ఉపాధ్యక్షులు వంగాల రాంకోటి, మండల టిడిపి, గ్రామీణ వైద్య సంఘం నాయకులు గుడిద వెంకటేశ్వర్లు, నాయకులు పగిడిపల్లి భద్రయ్య, గ్రామశాఖ అధ్యక్షులు గుడిద కృష్ణ తదితరులు ఉన్నారు.

# న్యూలిటిల్ ఫ్లవర్ విద్యార్థులు వనసమారాధన



**ప్రజాపక్షం/వైరా:** న్యూలిటిల్ ఫ్లవర్ పాఠశాల నిర్వాహకులు సోమవారం విద్యార్థులతో వెలుగుమట్ల అర్బన్ పార్క్ ఖమ్మం నందు వనసమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ పాల్గొని వనదేవతలకు పసుపు కుంకుమ చెల్లించి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పిల్లలు ఎంతో హుషారుగా కేరింతలు కొట్టి ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటు చేసిన పల్లెటూరులో ఆడుకునే ఆటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచి విద్యార్థులను సంతోషాలకు నిలయంగా మారాయి. ఈ సందర్భంగా కరస్పాండెంట్ డాక్టర్ పి.భూమేష్‌రావు, డైరెక్టర్ కుర్రా సుమన్ మాట్లాడుతూ పిల్లలు ప్రకృతితో మమేకమవుతూ తమను తాము మరిచిపోయి రోజంతా సరదాగా గడిపి వన భోజనాలు చేయడం, ప్రకృతితో మన బంధాన్ని గుర్తు చేసుకుంటూ అందరూ కలిసి ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యార్థుల ఆటలు పాటలు కబుర్లకు ఇది చక్కటి వేదిక. పిల్లలు, పెద్దల్లో ఉన్న సృజనాత్మకతను తట్టి లేపే క్రీడలు, నృత్యాలు, మధురస్మృతులు జీవితాంతం గుర్తుండిపోతుంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షాజీమ్యాథ్యూ, ఏవో నర్సింహారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన నూతి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని సోమవరం గ్రామంలో జమ్మి నర్సింహారావు, సుమ దీపిక దంపతుల కూతురు, కుమారుడు ఓణీల, పంచకట్టు వేడుకకు హాజరైన కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాల్ వైస్ చైర్మన్ ముళ్ళపాటి సీతారాములు, వేముల రత్నాకర్, రంగా జనార్ధన్, ఆనంద్‌రావు, తుమ్మల చిన్ని, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో కుట్టుమిషన్ పంపిణీ



**ప్రజాపక్షం/వైరా:** వైరా లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో షిరిడి సాయిబాబా మందిరంలో లయన్స్ సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్, సునీత దంపతుల కుమార్తె నిహారిక పుట్టినరోజు పురస్కరించుకొని నిరుపేద మహిళకు కుట్టు మిషన్‌ను ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు ఏడునూతల బుచ్చిరామారావు, వుంద్రు శ్యామ్‌బాబు, లగడపాటి ప్రభాకర్, చింతోజు నాగేశ్వరరావు, చింతలపూడి వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## గడప గడపకు సిపిఐ

**- దూసుకుపోతున్న ప్రచారం**




**ప్రజాపక్షం/భద్రాచలం :** గ్రామ పంచాయితీ ఎన్నికల్లో భాగంగా సిపిఐ గడప గడపకు ప్రచారం చేస్తోంది. శనివారం కాంగ్రెస్ శ్రేణులతో కలిసి సిపిఐ పోటీ చేసిన 16,19 వార్డుల్లో విస్తృత ప్రచారాన్ని నిర్వహించారు. కాంగ్రెస్ పొత్తుతో 16వ వార్డులో సిపిఐ అభ్యర్థి పితాని హెబ్సిబా, 19వ వార్డుల్లో తుర్రం మహేష్‌లు పోటీలో ఉన్నారు. ఈ సందర్భంగా అభ్యర్థులు ఓటర్లను ప్రసన్నత చేసుకుంటూ ముందుకు సాగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సిపిఐ అభ్యర్థులకు ఓటు వేసి గెలిపించాలని కోరుతున్నారు. తమకు ఓట్లు వేసి వార్డు సభ్యులుగా గెలిపిస్తే వార్డులను అభివృద్ధి పథంలో నడిపిస్తామని, ప్రతీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు. అదే విధంగా సిపిఐ, కాంగ్రెస్ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పూనెం కృష్ణకు అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించాలని కోరుతున్నారు. ఈ ప్రచారం కార్యక్రమంల్లో సిపిఐ, కాంగ్రెస్ శ్రేణులు మారెడ్డి శివాజీ, మీసాల భాస్కర్ రావు, కంభంమెట్టు శ్రీనివాస్, గుంజా రామారావు, నారపోగు ఏసు, మణి, బత్తుల శ్రీను, గురవయ్య, సాధనపల్లి సతీష్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా బిఆర్ అంబేద్కర్ వర్ధంతి



**ప్రజాపక్షం/కారేపల్లి:** కారేపల్లి అంబేద్కర్ సెంటర్ నందు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం సింగరేణి, మండల శాఖల ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 69వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ, వివిధ పార్టీల నాయకులు కుల మతాలకు అతీతంగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు మాట్లాడుతూ బడుగు బలహీన సబండ వర్గాలకు రాజ్యాంగం ద్వారా ఫలాలను అందించిన మహనీయుడు తను రాసిన రాజ్యాంగం ద్వారా ఫలాలను మన దేశమే కాకుండా ఇతర దేశలకు కూడా ఆదర్శం అన్నారు. ఈకార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం గ్రామ అధ్యక్షులు సోమందల నాగరాజు, కార్యదర్శి ఆదర్ల రామారావు, జిలకర వెంకటాద్రి, కొమ్ము ఉపేందర్, తొగర శ్రీను, నందనూరి సురేష్, తడికమల్ల నరేష్, రాష్ట్ర నాయకులు ఆదర్ల రాములు, శంకర్‌రావు, మండల కన్వీనర్ భోగిళ్ళ వెంకటేశ్వర్లు, కుల పెద్దలు ఆదేర్ల అంజయ్య, చెవుల శ్రీనివాసరావు, పొక్కిలి యుగంధర్, సోమందుల రాములు, ఆదర్ల వీరస్వామి, చెవుల చందు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా విద్యాశాఖ అధికారి ఆకస్మిక తనిఖీ



**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి మండలంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి నాగలక్ష్మీ ఆకస్మికంగా పలు పాఠశాలలను తనిఖీ చేశారు. ఎంపీపీఎస్ రాజుపేట, కేజీబీవీ ములకలపల్లి, జెడ్‌పిహెచ్ఎస్ ములకలపల్లి పాఠశాలలను, భవిత స్కూల్ నిర్మాణ పనులను పర్యవేక్షించారు. ఈసందర్భంగా తగిన సూచనలు చేశారు. విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పర్యవేక్షించి, తగిన సలహాలు సూచనలను అందించారు. ఈకార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి జి సత్యనారాయణ, ములకలపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కె లత, సిఆర్‌పిలు పాల్గొన్నారు.

**గ్రామ పంచాయితీ ఎన్నికలపై పర్యవేక్షించిన నాగలక్ష్మీ ....**

గ్రామ పంచాయితీ ఎన్నికలలో భాగంగా ములకలపల్లి మండల ప్రజాపరిషత్ కార్యాలయంను జిల్లా ప్రజాపరిషత్ భద్రాద్రి కొత్తగూడెం ముఖ్య కార్య నిర్వహణ అధికారి బి నాగలక్ష్మీ సందర్శించారు. ఈసందర్భంగా మండలంలోని గ్రామ పంచాయితీ ఎన్నికల ఏర్పాట్లను పర్యవేక్షించారు. మండల పరిషత్ సిబ్బందికి ఎన్నికల ఏర్పాట్లకు పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీఓ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



**ప్రజాపక్షం/మణుగూరు:** భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 70 వ వర్ధంతి వేడుకలను శనివారం మాదిగ జేఏసీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి సిద్దెల తిరుమల రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని అంబేద్కర్ కూడలి వద్ద జరిగిన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజాస్వామ్యాన్ని బలపరచడంలో అంబే ద్కర్ పోషించిన పాత్ర అపూర్వమని కొని యాడారు. ప్రతి భారత పౌరుడు తప్పని సరిగా రాజ్యాంగాన్ని చదవాలని, అంబే ద్కర్ చూపిన మార్గం మనల్ని చైతన్యవంతమైన సమాజం వైపు నడిపిస్తుందని, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టే బాధ్యత అందరిపైనా ఉందని పేర్కొ న్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ జేఏసీ నాయకులు ఇసుంపల్లి నాగేశ్వరావు, గుగ్గిల నరసింహారావు, గడ్డం రాంప్రసాద్, జి మధు, ఎస్ సుభాష్, రోహిత్, అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

# పంచాయతీ పోరులో కాంగ్రెస్ వర్సెస్ కాంగ్రెస్..!

**-కాంగ్రెస్‌లోనే రెండు వర్గాల నేతలు పరస్పరం నామినేషన్లు**
**-కత్తి మీద సాములా మారిన నాయకుల బుజ్జగింపులు**
**-తన వాళ్లను గెలిపించుకునే పనిలో నాయకులు**




**ప్రజాపక్షం/జూలూరుపాడు :** పల్లెపోరు హస్తం పార్టీలో అగ్గి రాజేసిందా? మరో మారు వర్గ పోరును బట్టబయలు చేసిందా? పాత, కొత్తగా విడిపోతున్న నేతలు పార్టీకి కొత్త తలనొప్పులు తెస్తున్నారా? లోపం ఎక్కడుందో సమస్య ఎవరి వల్ల వస్తోందో తెలిసినా నోరెత్తలేని పరిస్థితులు పార్టీలో ఉన్నాయా? జూలూరుపాడు మండలంలోనే అలా ఉందా? జిల్లా వ్యాప్తంగా ఇదే తంతు కొనసాగుతుందా? కాంగ్రెస్ వర్గ పోరుకు సమస్య ఎక్కడుంది? జూలూరుపాడు మండల పంచాయతీ పోరు రసవత్తరంగా మారుతోంది. జూలూరుపాడు మండలవ్యాప్తంగా 24గ్రామ పంచాయతీలకుగాను కోర్టు ఆదేశాలతో జూలూరుపాడు పంచాయతీ ఎన్నికలు నిలపగా మిగిలిన 23 పంచాయతీలలో 124 సర్పంచ్ అభ్యర్థులు నామినేషన్లు దాఖలుచేశారు. 188 వార్డు లకు 452 మంది అభ్యర్థులు నామినేషన్ దాఖలు చేశారు. దాఖలవుతున్న నామినేషన్లను పరిశీలిస్తే దాదాపు అన్నిచోట్ల పోటీ కాంగ్రెస్ వర్సెస్ కాంగ్రెస్ అన్నట్టుగానే ఉంటోంది తప్ప అధికార పార్టీ వర్సెస్ ప్రతిపక్షంలా కనిపించడం లేదని స్వయంగా హస్తం నేతలే అంటున్నారు. దాదాపు మండలంలోని ఒరిజినల్ కాంగ్రెస్, వలస కాంగ్రెస్ లీడర్ల మధ్య గట్టి పోటీ ఉందట. ముఖ్యంగా సీనియర్ లీడర్ల అనుచరులు కూడా రంగంలోకి దిగడంతో బుజ్జగింపులు కత్తిమీద సాములా మారాయన్న మాటలు వినిపిస్తున్నాయి. నామినేషన్స్ ఉపసంహరణకు ఎమ్మెల్యే అనుచరులు చేస్తున్న బుజ్జగింపు ప్రయత్నాలు ఏ మేరకు ఫలితం ఇస్తాయోనన్న భయాలు పెరుగుతున్నాయి. కొత్త, పాత కాంగ్రెస్ వర్గాల్లో తాను బలపరిచిన అభ్యర్థులను బరిలో దింపి గెలిపించుకునే పనిలో నాయకులు లీనమై ఉన్నారు.

**కాంగ్రెస్‌లోనే రెండు వర్గాల నేతలు పరస్పరం నామినేషన్**

జూలూరుపాడు మండలంలో మూడవ దశ పోలింగ్ జరిగే మెజారీటీ పంచాయితీలన్నిటిలో దాదాపుగా కొత్త, పాత కాంగ్రెస్ గా విడిపోయి నామినేషన్లు దాఖలు చేశారు. కాకర్ల, పాపకొల్లు, గుండ్లరేవు, బేతాల పాడు, గాంధీనగర్, చింతలతండా పంచాయతీ లలో కాగ్రెస్ వర్సెస్ కాంగ్రెస్ నువ్వా నేనా అన్నట్టుగా ఉందట. కీలకమైన, పొలిటికల్‌గా ఉపయోగపడే పంచాయితీలలో మంత్రి అనుచరులు కూడా నామినేషన్ వేయడంతో జూలూరుపాడు మండల హస్తం రాజకీయం రోజు రోజుకీ వేడెక్కుతోంది. ఎవరిని బరిలో ఉంచాలి, ఎవరిని బుజ్జగించాలి, ఇంకెవరిని తప్పించాలి. తప్పించిన వారికి ఏఏ పదవుల హామీ ఇవ్వాలి అన్న కన్ఫ్యూజన్ నాయకులలో పెరిగిపోతోందట. ఎమ్మెల్యే రాందాస్ నాయక్ అండ చూసుకొని కొందరు గ్రామ, మండల స్థాయి నేతలు వ్యవహరిస్తున్న తీరుపై ఎమ్మెల్యే అసహనంగా ఉన్నట్టు గుసగుసలు వినబడుతున్నాయి. మంత్రుల అనుచరులు సైతం తన మనుషులు బరిలో ఉండాల్సిందేనని పట్టుబడుతుండటం అందుకు కావాల్సిన వ్యూహాలకు పదును పెడుతుండటంతో జూలూరుపాడు మండల కాంగ్రెస్ రాజకీయం రెండు పడవల మీద ప్రయాణంగా మారిందంటున్నారు ప్రజలు.

**బరిలో ఉన్నవాళ్లు మావాళ్లే..**

బరిలో ఉన్నవాళ్ళలో ఎక్కువ మంది మా వాళ్ళే దీన్ని బట్టి పార్టీలో పంచాయతీ పోరు ఏ స్థాయిలో జరుగుతోందో మీరే అర్థం చేసుకోండని కాంగ్రెస్ నేతలే అంటున్నారు. కొత్త కాంగ్రెస్, పాత కాంగ్రెస్‌గా విడిపోయిన క్యాడర్. నామినేషన్లు దాఖలు చేశారు. మండలంలోని కొన్ని గ్రామ పంచాయితీల్లో కాంగ్రెస్ పార్టీ వారే ముగ్గురికి తగ్గకుండా నామినేషన్లు దాఖలు చేయడంతో ఎవరిని ఎవరు బుజ్జగించాలో అర్థంకాని పరిస్థితి నెలకొందట. ఎమ్మెల్యే వర్గీయులు, ఎన్నికలకు ముందు, ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ నుంచి వచ్చిన నాయకులు వర్గాలుగా ఏర్పడటం. అలా ఎవరికి వారు నామినేషన్లు దాఖలు చేయడంతో ఎవరిని తప్పించాలి. ఇంకెవరిని బుజ్జగించాలి. అసలు ఆ పనిచేయాల్సింది ఎవరో కూడా తేల్చుకోలేక నాయకులు తలపట్టుకుంటున్నారట. మండలవ్యాప్తంగా పార్టీలోని మారిన వాతావరణాన్ని కంట్రోల్‌లోకి తెస్తారా? లేక ముందు మీరు మీరు కొట్టుకోండి. గెలిచి వచ్చిన వారి మెడలో మేం వీరతాడు వేస్తామని పార్టీ పెద్దలు చూస్తూ కూర్చుంటారా? అన్నది ఇక్కడ ఇంట్రస్టింగ్ పాయింట్. ఇక్కడున్న ఇంకో మహా గొప్ప అడ్వాంటేజ్ ఏంటంటే. ఎవరు గెలిచినా కాంగ్రెస్ అభ్యర్థే కాబట్టి పార్టీకి వచ్చే నష్టం ఏదీ లేదు. కాకుంటే. లోకల్ పట్టు పాత కాంగ్రెస్ కు ఎక్కువ ఉందా? లేక కొత్త కాంగ్రెస్ కు ఉందా అన్నది మాత్రమే తేలాల్సి ఉంది.

# బెల్టు షాపులు రద్దు చేయాలని మహిళల నిరసన



**ప్రజాపక్షం/జూలూరుపాడు:** జూలూరుపాడు మండల వ్యాప్తంగా రోజురోజుకు పెరుగుతున్న బెల్ట్ షాపులను నియంత్రించాలని కోరుతూ జిల్లా ఎక్సైజ్ కార్యాలయం ఎదుట శనివారం మహిళలు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ జానయ్యకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ మద్యం వ్యాపారాలు బెల్ట్ షాపుల ద్వారా తమ యొక్క వ్యాపారాన్ని పెంచుకుంటూ ఆదాయాన్ని సంపాదిస్తున్నారు. విచ్చలవిడిగా బెల్ట్ షాపులకు మద్యం సరఫరా చేస్తూ వ్యాపారులు బెల్ట్ షాపు లకు మద్యం సరఫరా చేస్తున్న ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో విచ్చలవిడిగా బెల్ట్ షాపులు తెరుస్తూ ప్రజలను ఆర్థికంగా, ఆరోగ్యపరంగా కుటుంబాలను చితిమేస్తూ తమ వ్యాపారాన్ని సాగిస్తున్నారు దీనిపై జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారులు దృష్టి సారించాలని వినతిపత్రం అందజేశారు. బెల్ట్ షాపుల నియంత్రణపై చర్యలు తీసుకొని పక్షంలో రానున్న రోజుల్లో మండల వ్యాప్తంగా తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. వినతిపత్రంలో కోరారు ఎక్సైజ్ సూపరిండెంట్ దీనిపై స్పందిస్తూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎస్కే ఫరీనా, భోగలక్ష్మి, మంజుల, కాసింబి, నూర్జ తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో నామినేషన్ల వెల్లువ

**-సర్పంచ్ స్థానాలకు 106**
**-వార్డు మెంబర్లకు 524**




**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి మండలంలోని 21 గ్రామ పంచాయతీలకు త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో ఈ నెల 4 నుండి ప్రారంభమైన నామినేషన్ల కార్యక్రమానికి అభ్యర్థులు భారీగా నామినేషన్లు దాఖలు చేశారు.మొత్తం 21 పంచాయితీలకు 106 నామినేషన్లు సర్పంచ్ పదవికి, 524 నామినేషన్లు వార్డ్ మెంబర్ పదవికి దాఖలైనట్లు అదికారులు తెలిపారు. మండల పరిధిలోని కిష్టారం సర్పంచ్ స్థానానికి అత్యధికంగా 11 నామినేషన్లు సర్పంచ్ పదివికి దాఖలు కాగా, రామగోవిందాపురం, తుమ్మూరు, రేగళ్ళపాడు గ్రామ పంచాయితీల సర్పంచ్ పదవికి ఒక్కో దానికి 2 నామినేషన్లు దాఖలైనాయి. నామినేషన్ల ఉపసంహరణకు ఈ నెల 9 వరకు గడువు ఉంది. ఈ నెల 10న బరిలో నిలిచే అభ్యర్థులెవరనేది తెలిసిపోతుంది. ఇప్పటికే రెబల్ అభ్యర్థులతో పాటు ఇండిపెండెంట్ గా నామినేషన్ దాఖలు చేసిన అభ్యర్థులతో చర్చలు సాగుతున్నాయి. ఈ నేపద్యంలో పోటీలో ఉండే అభ్యర్థులు ఇప్పటికే గ్రామాల్లో ప్రచారానికి శ్రీకారం చుట్టారు. కొన్ని చోట్ల అధికార పార్టీ అభ్యర్థులకు గెలుపు అవకాశాలు కనిపిస్తుండగా, మరికొన్ని చోట్ల రెబల్ అభ్యర్థుల వైపు మెజార్టీ ప్రజలు మొగ్గు చూపుతున్నారు.

# అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని రక్షించుకుందాం

**- సిపిఐ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్థంతి**



**ప్రజాపక్షం/పాల్వంచ :** భారత రాజ్యాంగాన్ని అమలు చేస్తామని, రాజ్యాంగంపై ప్రమాణం చేసి గద్దెనెక్కిన పాలకులు రాజ్యాంగాన్ని అమలు పరచటం లేదని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుశెట్టి రాహుల్ అన్నారు. సిపిఐ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 69 వ, వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం రాహుల్ మాట్లాడుతూ బిఆర్ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దేశానికి సర్వోత్కృష్ట చట్టమని, భారత రాజ్యాంగం ద్వారా దేశానికి గణతంత్ర ప్రతిపత్తి వచ్చిందన్నారు. రాజ్యాంగాన్ని అమలు పరిచిన తరువాత స్వతంత్ర భారతదేశం సర్వసత్తాక ప్రజాస్వామ్య, గణతంత్ర రాజ్యంగా అవతరించినదన్నారు. భారత రాజ్యాంగం ద్వారా కల్పించబడిన ప్రాథమిక హక్కులను అమలు చేయకుండా పాలక వర్గాలు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం మతచాందస విధానాలతో దేశాన్ని పాలిస్తున్నదని, తమ ఎజెండా, విధానాలను ప్రజలపై రుద్ది, మత విద్వేషాలను సృష్టించాలను కుయుక్తులు పన్నుతుందని విమర్శించారు. ప్రధానమంత్రి నరేంద్రమోడి విధానాలు దేశానికి , బిజేపి సిద్ధాంతాలతో రాజ్యాంగం ప్రమాదపుటంచుల్లో పడే పరిస్థితులు ఉన్నాయని ఆందోళన వ్యక్తం చేశారు.అంబేద్కర్ స్ఫూర్తితో రాజ్యాంగాన్ని పరిరక్షించుకొందామన్నారు. సమాన హక్కుల హక్కుల సాధన కోసం, అసమాన నవ సమాజ నిర్మాణం కోసం కమ్యూనిస్టు కార్యకర్తలు పాటుపడాలని, పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు వీసంశెట్టి పద్మజ, నిమ్మల రాంబాబు, ఇట్టి వెంకటరావు, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షులు శనగారపు శ్రీనివాసరావు, మిల్లు డ్రైవర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు నరహరి నాగేశ్వరరావు, దళిత హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు డి. చెన్నయ్య, నాయకులుకరీమ్, కోమటి శ్రీను, లాల్‌పాషా తదితరులు పాల్గొన్నారు.

**- ఎస్‌సి,ఎస్‌టి హక్కుల పరి రక్షణ సంఘం ఆధ్వర్యంలో :**

రాజ్యాంగాన్ని ఎవరైనా మార్చాలని చూస్తే ప్రభుత్వాలు కూలిపోతాయని నాయకులు హెచ్చరించారు. ఆసంఘం ఆధ్వర్యంలో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ 69 వ, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్‌రాజ్యాంగ ఫలితంగానే ఎస్‌సి, ఎస్‌టి,మైనారిటలు, బిసీలు వారి హక్కులను అనుభవిస్తున్నారని అన్నారు. అంబేద్కర్ కొందరి వాడు కాదని, అందరివాడన్నారు. ఈ కార్యక్రమంలో కాల్వ దేవదాసు, కాల్వ భాస్కర్, ప్రకాష్, దాసరి నాగేశ్వరరావు, ముళ్ళపూడి రాజేంద్రకుమార్ తదితరులు పాల్గొన్నారు.

**- అంబేద్క ఆశయ సాధన కోసం పోరాడాలి:**

తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటి ఎస్‌సి, ఎస్‌టి వెల్ఫేర్ అసోసియేషన్ అధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేటిపిఎస్ అంబేద్కర్ సెంటర్‌లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రాజ్యాంగాన్ని రక్షించుకొందామన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం స్టేట్ డిప్యూటి జనరల్ సెక్రటరి కూరపాటి రమేష్, రీజినల్ ప్రసిడెంట్ వరికుటి శ్రీనివాసరావు,డి. శ్యాంసుందర్, సిహెచ్ విద్యాసాగర్, పొదెం క్రిష్ణ, తంబాల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసి కార్మికుల రిలే దీక్షలకు సిపిఐ సంపూర్ణ మద్దతు

**-కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి**
**-సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్**



**ప్రజాపక్షం/మణుగూరు:** కార్మికుల సమస్యలు పరిష్కరించాలని గత 15 రోజులుగా వారి న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించాలని మణుగూరు ఆర్టీసి డిపో ముందు చేస్తున్న రిలేదీక్షలను శనివారం సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్, ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల భిక్షం లు సందర్శించి వారికి మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా సిపిఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ మాట్లాడుతూ మణుగూరు ఆర్టీసి డిపోలో పనిచేస్తున్న కార్మికులు అనేక మంది రాత్రి వేళలో పనిచేసి కార్మికులు డ్యూటీ దిగి రెస్ట్ తీసుకోవటానికి రెస్ట్ రూమ్ లేకపోవటంతో కార్మికులు ఒత్తిడికి గురవుతున్నారని, నైట్ అవుట్ సర్వీస్ లకు రెస్ట్ రూమ్ ఏర్పాటు చేయాలని, మహిళలకు సపరేటు రెస్ట్ రూమ్ ఎర్పాటు చేయాలని, ఈపిసి, కెఎంపిఎల్ వేధింపులు ఆపాలని, కార్మికులకు ఇబ్బంది లేకుండా చూడాలని, అన్ని సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గత 15 రోజులుగా కార్మికులు నిరసన తెలియజేస్తున్న యాజమాన్యం ఎందుకు స్పందించటం లేదని వారు ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్షులు రాయల బిక్షం, ఆర్టీసి కార్మికులు పాల్గొన్నారు.

# మండలంలో భారీగా నామినేషన్లు..!

**ఏకగ్రీవం అయిన గంగదేవిపాడు పంచాయతీ**



**ప్రజాపక్షం/పెనుబల్లి:** డిసెంబర్ 17 న మూడో విడత జరగనున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో మండలంలో భారీగా సర్పంచ్ పదవులకు వార్డు సభ్యుల పదవులకు నామినేషన్లు దాఖలయ్యాయి. మండలంలో మొత్తం 32 పంచాయతీలకు ఎన్నికలు జరగనుండగా అందులో గంగదేవిపాడు గ్రామపంచాయతీ ఏకగ్రీవ ఎన్నిక జరిగింది. మిగిలిన 31 పంచాయతీలు ఎన్నికలు జరగనున్నాయి. 32 పంచాయతీలకు గాను 158 మంది అభ్యర్థులు సర్పంచ్ ఎన్నికల్లో పోటీ చేసేందుకు నామినేషన్లు దాఖలు చేశారు. 32 పంచాయతీలకు గాను మొత్తం 298 వార్డులకు 680 నామినేషన్ లో దాఖలు అయ్యాయి. ఈ నెల ఎనిమిదో తారీకున ఉపసంహరణ గడువు ముగిసిన తర్వాత ఎంతమంది అభ్యర్థులు రంగంలో ఉంటారనేది తేలనుంది. ఇది ఇలా ఉండగా అధికార పార్టీ మండలంలోని కొన్ని పంచాయతీలపై ప్రత్యేక దృష్టి సారించి ఏకగ్రీవం జరిగేలా పావులు కదుపుతున్నారు. బుజ్జగింపులు బతిమిలాటలతో బంధుత్వాలు స్నేహాలతో సంబంధాలు ఏర్పరచుకొని గ్రామాల అభివృద్ధి జరిగేలా ఏకగ్రీవం చేసుకునేందుకు ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నారు. అందులో భాగంగా గంగదేవిపాడు పంచాయతీని ఏకగ్రీవం చేయటంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పంది వెంకటేశ్వరరావు తీవ్ర కృషి చేశారు. అదే వరవడితో పలు పంచాయతీలు ఏకగ్రీవం చేసేందుకు చర్చోప చర్చలు జరుపుతున్నారు. ఏకగ్రీవం అయితే ప్రత్యేక నిధులు వస్తాయని గ్రామాలు అభివృద్ధి జరుగుతాయని నాయకులు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.

**ఏకగ్రీవం అయిన గంగదేవిపాడు పంచాయతీ...**

నాలుగు దశాబ్దాలన్నర క్రితం ఏకగ్రీవం గంగదేవిపాడు గ్రామానికి 1979 లో గిరిజన అభ్యర్థి బానోతు పంతులు, ఉప సర్పంచ్ గా కాకావేంకటేశ్వర్లు ఎన్నికయ్యారు. మళ్ళీ ఈ ఏడాది జరిగే పంచాయతీ ఎన్నికల్లో మళ్ళీ గిరిజన అభ్యర్థి మాలోతు రాదాకృష్ణ సర్పంచ్ పదవి ఏకగ్రీవం అయ్యింది. మాలోతు రాధాకృష్ణ, అతని భార్య నామినేషన్లు దాఖలు కావడంతో సర్పంచ్ పదవి ఏకగ్రీవమై కాంగ్రెస్ పార్టీ బలపర్చిన అభ్యర్థి మాలోతు రాధాకృష్ణ పంచాయతీ సర్పంచ్ పదవి లాంచనమైంది. పెనుబల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో రెండున్నర దశాబ్దం అనంతరం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సర్పంచ్ పదవి వరించింది. పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు నేతృత్వంలో రాజకీయ వ్యూహాలతో ప్రతిపక్ష పార్టీలను మెప్పించి గంగదేవిపాడులో ఎన్నికను ఏకగ్రీవం చేసి సర్పంచ్ గా మాలోతు రాధాకృష్ణ ఎన్నిక అయ్యారు. ఎన్నిక అయిన వెంటనే గ్రామ సేవకి శ్రీకారం చుట్టారు. ఒక గ్రామస్తుడికి ఇంటిని నిర్మించి ఇస్తామన్నా ఇచ్చిన మాట ప్రకారం ఇంటిని నిర్మించేందుకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా గ్రామస్తుడి ఇంటిని, ఇంటి స్థలాన్ని పరిశీలించి త్వరలో ఇంటి నిర్మాణం చేపడతామని గ్రామ పెద్దల సమక్షంలో తెలిపారు.

## సిపిఐ సర్పంచ్ అభ్యర్థి మెస్సు మమత విజయమే లక్ష్యంగా ప్రచారం



**ప్రజాపక్షం/ఆళ్లపల్లి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు, ఆళ్లపల్లి మండల మాజీ వైస్ ఎంపీపీ రేసు ఎల్లయ్య ఆధ్వర్యంలో ఆల్లపల్లి గ్రామ పంచాయితీ సిపిఐ పార్టీ సర్పంచ్ అభ్యర్థి మెస్సు మమత విజయమే లక్ష్యంగా మైలారం గ్రా మంలో ఇంటింటి ప్రచారం శనివారం నిర్వహించారు. ఈసందర్భంగా రేసు ఎల్లయ్య మాట్లాడుతూ 100 సంవత్సరాలుగా ప్రజలను కాపాడుతున్న పార్టీ సిపిఐ పార్టీ, అదే విధంగా ప్రజలు కాపాడుకుంటున్న పార్టీ సిపిఐ పార్టీ అని అన్నారు. ప్రచారంలో ప్రజల నుండి వస్తున్న స్పందనగాను సిపిఐ పార్టీ యువజన విభాగం తరపున కృతజ్ఞతలు తెలిపారు. మూడో సారి సర్పంచ్ పదవిని కైవసం చేసుకునే విధంగా కార్యకర్తల వ్యూహరచరణ, అదే విధంగా గత పది సంవత్సరాలుగా ఆళ్లపల్లి మండల కేంద్రంలో సిపిఐ పార్టీ చేసిన అభివృద్ధే ఎజెండాగా ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో ఆళ్లపల్లి మండల మాజీ ఉపసర్పంచ్ గుంతోజు సదానంద చారి, మద్దెల వెంకటేశ్వర్లు, కుంట సహదేవ్, పరమ ఇమ్మానేయులు, శ్రీరామ్ హరీష్, నరెడ్ల బిక్షం, నరెడ్ల శివ, తదితరులు పాల్గొన్నారు.

## తాళ్లగొమ్మూరును ఆదర్శ పంచాయితీగా తీర్చిదిద్దుతా

**-ప్రజా బలంతోనే సర్పంచ్‌గా పోటీ**
**-ఉంగరం గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని విజ్ఞప్తి**



**ప్రజాపక్షం/బూర్గంపాడు:** ఆదర్శ పంచాయితీగా తాళ్లగొమ్మూరును తీర్చిదిద్దుతానని బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి గుమ్మడి కృష్ణవేణి అన్నారు. శనివారం మండల పరిధిలోని తాళ్ల గొమ్మూరులో ఆమె పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా బలంతోనే తాళ్లగొమ్మూరు గ్రామ పంచాయితీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు స్పష్టం చేశారు. పంచాయితీలో డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సమస్య, విద్యుత్ సమస్యలు, ఇంటి పనుల సమస్యలు ఉన్నాయని, వాటిని గెలిపించిన వెంటనే పరిష్కారిస్తానని తెలిపారు. పంచాయితీలోని ఫంక్షన్ హాల్ రూపు రేఖలను మార్చి, ప్రజలకు మరింత చేరువ చేస్తానని అన్నారు. ఎన్నికలలో ప్రచారంలో భాగంగా ప్రజలకు మరింత చేరువ కావడం జరిగిందని, ఈ ప్రచారంలో ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన ప్రతి సమస్యలను దశల వారిగా పరిష్కరిస్తానని తెలిపారు. ప్రజలు తనతో పాటు వార్డు సభ్యులను సైతం గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో భాగంగా బ్యాలెట్ నమూనాలోని క్రమ సంఖ్య 1 లోని ఉంగరం గుర్తు పై ఓటు వేసి తనను గెలిపించాలని ప్రజలకు కోరారు.

## బెండాలపాడు పంచాయితీ సర్పంచ్‌గా కాంగ్రెస్ అభ్యర్థి బొర్రా లలితా ఏకగ్రీవం



**ప్రజాపక్షం/చంద్రుగొండ:** బెండాలపాడు గ్రామ పంచాయితీ ప్రజలు, యువతి యువకులు, మహిళలు, గ్రామ పెద్దలు అందరి సమన్వయంతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బొర్రా లలితాను ఏకగ్రీవంగా ప్రకటించారు. గ్రామ అభివృద్ధి కోసం ఎస్టీ మహిళా రిజర్వ్ చేసిన ఈ స్థానానికి గ్రామ పెద్దలు, యువకులు, అన్ని వర్గాల ప్రజలు, అన్ని రాజకీయ పార్టీలు ఒకే అభిప్రాయంతో ముందుకొచ్చారు. రాజకీయాలను పక్కనపెట్టి కాంగ్రెస్ అభ్యర్థికి సర్వసభ్య మద్దతు ప్రకటించారు.

**ఎంఎల్‌ఏ జారె చొరవ..**

బెండాలపాడు పంచాయితీని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ఇందిరమ్మ ఇండ్లు పైలెట్ ప్రాజెక్ట్ కింద రాష్ట్రంలోని ఎక్కడ లేని విధంగా అత్యధికంగా 312 ఇండ్లు ఇచ్చి సుమారు 15కోట్ల 60లక్షల రూపాయలు వ్యయంతో నిర్మాణం చేపట్టారు. సాక్షాతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని బెండాలపాడు గ్రామానికి తీసుకొచ్చి ఇందిరమ్మ ఇండ్లు రాష్ట్ర వ్యాప్త గృహ ప్రవేశ ప్రారంభోత్సవ కార్యక్రమాలను సీఎం చేతుల మీదుగా ప్రారంభించారు. ఎంఎల్‌ఏ పంచాయితీ గ్రామాభివృద్ధిని గ్రామస్తుల సమన్వయంతో కలుపుకొని రాజకీయాలకు అతీతంగా తన భుజాలపై వేసుకుని వివిధ దశల్లో అభివృద్ధి పనులు చేస్తున్నారు. ఈసందర్భంగా ఏకగ్రీవంగా సర్పంచ్‌గా ఎన్నికైనా బొర్రా లలిత మాట్లాడుతూ నన్ను బెండాలపాడు పంచాయితీకి ఏకగ్రీవంగా ఎన్నికున్న అన్ని పార్టీల వారికి, నాతోపాటు 10 వార్డుల్లో ఎన్నికైన సభ్యులకు పంచాయితీ ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు.

# సిపిఐ అభ్యర్థుల విజయకేతనం



**- ఏకగ్రీవంతో ఎరుపెక్కిన గ్రామాలు**
**-అంబరాన్నంటిన శ్రేణుల సంబురాలు**
**-కృతజ్ఞతలు తెలిపిన జిల్లా కార్యదర్శి దండి**





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఖమ్మం రూరల్ మండలం సిపిఐ పార్టీ తన సత్తాను పంచాయతీ ఎన్నికల సాక్షిగా నిలబెట్టుకుంది. అధికార పార్టీ సైతం దక్కని గౌరవాన్ని దక్కించుకుంది. పెట్టని కంచుకోటలైన దారేడు, పల్లె గూడెంలను పోలింగ్‌కు ముందే ఏకగ్రీవంగా కైవసం చేసుకొని, విజయధూమ్‌ధూబిని మోగించింది. దారేడులో 8వార్డుల గాను సిపిఐ 2వార్డులు, బిఆర్ఎస్ 3వార్డులు, కాంగ్రెస్ 3వార్డులు తీసుకున్నాయి. అలాగే పల్లెగూడెం 10వార్డులకు గాను బిఆర్ఎస్ 2,కాంగ్రెస్ 1, సిపిఎం 1వార్డు తీసుకున్నాయి. ఈ నేపథ్యంలో దారేడు సిపిఐ సర్పంచ్‌గా బత్తుల వెంకటేశ్వర్లు, పల్లెగూడెం సర్పంచ్‌గా చుండురు సృజన ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఉపసర్పంచ్‌లకు సంబంధించి చర్చలు నడుస్తున్నాయి. దారేడు 5వ సారి సర్పంచ్‌గా వరుసగా గెలుస్తుండటం విశేషం. సిపిఐ జిల్లా పార్టీతో పాటు సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, సిపిఐ జిల్లాకార్యవర్గ సభ్యులు పుచ్చకాయల కమలాకర్, పాలేరు సిపిఐ నాయకులు లింగ వెంకటనారాయణ, అగ్రస్థాయి నాయకత్వం చూపిన చొరవ ఈ విజయానికి ఎర్రమాలలను అందించింది. సిపిఐ ఏకగ్రీవంగా సాధించిన ఘనత సాక్షిగా గ్రామాలు ఎరుపెక్కడంతో పాటు సంబురాలు అంబరాన్నంటాయి.

**అభినందనలు తెలిపిన దండి సురేష్...**

పల్లెగూడెందారేడులు ఏకగ్రీవ పంచాయతీలుగ ఎన్నుకోవడంలో సిపిఐ శాఖలు చూపిన చొరవపై సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అభినందనలు తెలిపారు. సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంత్ రావు, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మిడకంటి చిన్న వెంకట్‌రెడ్డి, సిపిఐ జిల్లా సమితి సభ్యుడు వెంపటి సురేందర్ అభినందించారు. సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు మెంబర్లుగా ఎన్నికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు అందించారు. అలాగే పడమటితండాలో నాలుగు వార్డులను సిపిఐ ఏకగ్రీవంగా ఎన్నిక కావడంపై హర్షం వ్యక్తం చేశారు. ఈ గెలుపుకు క్రీయాశీలకంగా వ్యవహరించిన సిపిఐ జిల్లా కార్యవర సభ్యులు పుచ్చకాయల కమలాకర్, సిపిఐ పాలేరు నియోజకవర్గ నాయకులు లింగ వెంకటనారాయణ, సిపిఐ జిల్లా పార్టీకి ప్రత్యేకధన్యవాదాలు తెలిపారు. అలాగే ఏకగ్రీవానికి సహకరించిన పార్టీలకు కృతజ్ఞతలు తెలిపారు. ఇదే జోష్‌తో సిపిఐ పోటీ చేస్తున్న గ్రామాలలో శ్రేణులు రెట్టింపు ఉత్సాహంతో గెలుపుకు కృషి చేయాలని పిలుపునిచ్చారు

# తిరుమలాయపాలెం ఐదుగురు సర్పంచ్ అభ్యర్థులు ఏకగ్రీవం

**- హస్నాబాద్‌లో నామినేషన్ ఉపసంహరణలో స్వల్ప ఉద్రిక్తత**












**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** పంచాయతీ పోరులో కీలక ఘట్టం చెదురు మొదురు సంఘటనలు ప్రశాంతంగా నామినేషన్ ఉపసంహరణ జరిగింది. మొత్తం 40 గ్రామ పంచాయతీల పరిధిలో 222 మంది సర్పంచ్ అభ్యర్థుల నామినేషన్ దాఖలు చేయగా 891 వార్డు సభ్యులు నామినేషన్ దాఖలు చేశారు. నామినేషన్ ఉపసంహరణలో రాజకీయ పార్టీల ఏకభిప్రాయంతో ప్రజల అభీష్టం మేరకు ఐదు గ్రామ పంచాయతీల సర్పంచ్ అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మొదటిగా తిమ్మకపేట సర్పంచ్ అభ్యర్థి రేపాకుల సుభద్రను, లక్ష్మీ దేవిపల్లి తండా సర్పంచ్ అభ్యర్థి మూడు వెంకట్, హస్నాబాద్ కొవ్వూరి పద్మ, ఎర్రగడ్డ నల్లమల్ల కీర్తి చౌదరి, హైదర్‌సాయి పేట సర్పంచ్ అభ్యర్థి బాణోతు సిమ్లాను ఏకగ్రీవంగా ఎనుకున్నారు. గెలుపొందిన అభ్యర్థులు మా మీద ఎంతో నమ్మకంతో గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థులుగా ఎన్నుకున్నందుకు ప్రత్యేకంగా గ్రామ నాయకులకు, ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. గ్రామాల్లో అభివృద్ధి ఏజెండాగా ప్రజలకు అండదండగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఏకగ్రీవంగా ఎన్నికైన సర్పంచ్ అభ్యర్థులను రిటర్నింగ్ అధికారులు అధికారికంగా ప్రకటించాల్సి ఉంది.

# కాంగ్రెస్‌తో దోస్తి కట్టిన కామ్రేడ్‌ల గెలుపు బాధ్యత మాదే

**- రామసహాయం నరేష్‌రెడ్డి**



**ప్రజాపక్షం/ తిరుమలాయపాలెం :** తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చేస్తున్న సంక్షేమ పథకాలు అన్ని కమ్యూనిస్టుల మనోభావాలకు దగ్గరగా ఉన్నాయని, పేద ప్రజల ఆర్థిక అభివృద్ధికి ఆయన ఎంతో కృషి చేస్తున్నారని జిల్లా కాంగ్రెస్ నాయకులు, బీరోలు సొసైటీ చైర్మన్ రామసహాయం నరేష్‌రెడ్డి అన్నారు. తిరుమలాయపాలెం మండలంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల నేపథ్యంలో మండలంలో కాంగ్రెస్‌తో దోస్తితో పోటీ చేస్తున్న కామ్రేడ్‌ల గెలుపు బాధ్యత మాదే అని ఆయన ధీమా వ్యక్తం చేశారు. పాలేరు నియోజకవర్గంలో 2023 అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు పలికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి గెలుపుకు కారణమైన కామ్రేడ్‌లకు అండగా ఉంటామని ఆయన తెలిపారు. ప్రస్తుతం కాంగ్రెస్‌తో సన్నితంగా ఉండే కామ్రేడ్‌లు పోటీ చేసే సర్పంచ్‌లను అన్ని విధాల సహకరిస్తూ వారి గెలుపుకు పూర్తి మద్దతు ఇస్తామని ఆయన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, కామ్రేల కోరుకుంది అదేనని వారు భావించి కాంగ్రెస్ ప్రభుత్వానికి అండగా నిలిచారని ఆయన అన్నారు. ఇప్పటికే మండలంలో పార్టీలకతీతంగా కులమతాలకతీతంగా అర్హులైన లబ్ధిదారుల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, రానున్న రెండు విడతల్లో మండలంలో దాదాపు నిరుపేదల అందరికీ ఇందిరమ్మ ఇండ్లు కట్టిస్తామని ఆయన తెలిపారు. పేద ప్రజల కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాలేరు అభివృద్ధికి వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నారన్నారు. గ్రామపంచాయతీ ఎన్నికల అనంతరం ప్రతి గ్రామంలో మౌలిక వసతులు కల్పిస్తారని ఆయన తెలిపారు. అభివృద్ధి చేసే కాంగ్రెస్ ఫ్రభుత్వాన్ని దీవించి కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. తిరుమలాయపాలెం మండలంలో ఎక్కువశాతం సర్పంచ్ అభ్యర్థులకు కాంగ్రెస్ వారు ఇద్దరు ముగ్గురు నామినేషన్ వేశారని, మంత్రి శ్రీనివాస్‌రెడ్డి సూచించిన అభ్యర్థులే పోటీలో ఉంటారని, మిగితా వారికి వివిధ పదవుల్లో స్థానం కల్పిస్తారని, మిగితా కాంగ్రెస్ అభ్యర్థులు ఉపసహరించుకోవాలని ఆయన తెలిపారు.

## ఆసుపత్రి తనిఖీ



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండలంలోని చెరువుమాధారం, మండల కేంద్రం లోని సీహెచ్సీ ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్. రామారావు శనివారం ఆకస్మికంగా తనీఖీ చేశారు. తొలుత చెరువుమాధారంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం షిఫ్టింగ్ పనులను పరిశీలించారు. యుద్ధప్రాతిపధికన పనులు పూర్తి చేసి వైద్య సేవలు అందించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అనంతరం నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రం ను సందర్శించారు. రికార్డులను పరిశీలించారు. ఆపరేషన్ థియేటర్ ను, ఫార్మసీని, టీకాల నిల్వలు ఉంచు గదిని పరిశీలించారు. సిబ్బంది కి పలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు డాక్టర్ కె.రాజేష్, కవిత, సన, నాగమణి, శ్రావణ్ కుమార్, సిబ్బంది. పాల్గొన్నారు.

## పోస్టల్ బ్యాలెట్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** పంచాయతీ ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బంది తమ ఓటు హక్కు వేసేందుకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎన్నికల కమిషన్ సూచనల మేరకు ఎన్నికల విధులు నిర్వహించే ఓటర్లకు, అత్యవసర సేవల్లో పనిచేసే ఓటర్లకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యం కల్పించబడుతుందని తెలిపారు. దీని కోసం పోస్టల్ ఓటింగ్ సెంటర్, ఓటర్ ఫెసిలిటేషన్ సెంటర్ సంబంధిత మండల ఎంపిడివో కార్యాలయం వద్ద ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. మొదటి విడత పోలింగ్ జరిగే గ్రామాలు, ఓటు హక్కు ఉండి ఎన్నికల విధులను నిర్వహించే సిబ్బంది డిసెంబర్ ఎనిమిదిన రెండవ విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో విధులు నిర్వహించే సిబ్బంది, డిసెంబర్ 12న మూడవ విడత పోలింగ్ జరిగే గ్రామాల్లో ఓటు హక్కు ఉండి ఎన్నికల విధులు నిర్వహించే సిబ్బంది డిసెంబర్ 15న ఓటు హక్కు పోస్టల్ బ్యాలెట్ ద్వారా సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను గెలిపించండి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులతో పాటు, వార్డ్ మెంబర్లుగా పోటీ చేస్తున్న అభ్యర్థులను అత్యధిక మెజారిటీతో గెలిపించాలని సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. శనివారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకుడు డా.మట్టా దయానంద్ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ప్రజలకు మంచి చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని ప్రజలకు మరింత చేరువ చేయాలని ఉద్దేశ్యంతో ప్రజలు నచ్చిన, ప్రజలు మెచ్చిన సర్పంచ్ అభ్యర్థులకు మద్దతు ప్రకటించడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించడం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి , సంక్షేమ పథకాలు మీ గుమ్మం ముందుకు వస్తాయన్నారు.ఈ కార్యక్రమంలో కిష్టారం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకుడు నరుకుళ్ళ అప్పారావు, కమల్ పాషా, టోపి శ్రీను, మొరిశెట్టి సాంబ కిష్టారం నాయకులు తదితరులున్నారు.

## అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం



**ప్రజాపక్షం/ ఎర్రుపాలెం :** మండల పరిధిలోని జమలాపురం గ్రామ సర్పంచ్‌గా తుళ్లూరి నిర్మల కుమారి అధికార బాధ్యతలు చేపట్టిన మొదటి రోజే అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. జమలాపురం గ్రామంలోని ఎస్సీకాలనీలో ఎన్నో రోజులుగా వెంటాడుతున్న నీటి సమస్యని కాలనీవాసులు సర్పంచ్ నిర్మలకుమారి దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన నిర్మలకుమారి రూ.35వేలు ఖర్చు పెట్టి మంచినీటి మోటార్‌ను ఏర్పాటు చేసి ప్రజల నీటి సమస్యను పరిష్కరించారు. కాలనీవాసుల అభ్యర్థన మేరకు మోటార్‌ను ఏర్పాటు చేయడం ద్వారా కాలనీ మహిళలు, కాలనీవాసులు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్ నిర్మలకుమారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, కాలనీ పెద్దలు, కేఎన్ఆర్ యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 31 వార్డులు ఏకగ్రీవం

**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో స్థానిక సమరంలో భాగంగా అవార్డులకు ఒకే ఒక నామినేషన్ లో అభ్యర్థులు దాఖలు చేయగా ఏకగ్రీవం అయినట్లు అధికారులు ప్రకటించారు. మండల పరిధిలోని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి స్వగ్రామంలో సర్పంచ్ అభ్యర్థితో పాటు పది వార్డులు ఏకగ్రీవం అయ్యాయి. తెలగవరంలో ఆరు వార్డులు ఏకగ్రీవం కాగా , ఒక వార్డు పోటీలో ఉంది. ముచ్చారంలో 10వ వార్డు ఏకగ్రీవం అయింది. పోచవరంలో 8 వార్డులకు గాను మూడు వార్డులు ఏకగ్రీవం కాగా ఐదు వార్డుల్లో పోటీలో ఉన్నారు. లక్ష్మీపురంలో రెండు వార్డులు ఏకగ్రం అయ్యాయి. కొర్లగూడెంలో 8 వార్డులు ఏకగ్రీవం అయ్యాయి మండలంలో స్క్రూటినీ సందర్భంగా 31 వార్డులు ఏకగ్రీవం అయినట్లు అధికారులు ప్రకటించారు.

## గ్రామాల్లో మందు, ముక్కతో విందు భోజనాలు



**ప్రజాపక్షం/కల్లూరు:** కల్లూరు మండల పరిధిలోని స్థానిక సమరం సందర్భంగా గ్రామాలలో మందు ముక్క విందు భోజనాలు కొనసాగుతున్నవి. ఉదయం టిఫిన్, మధ్యాహ్నం ముక్కతో, రాత్రి మందుతోహాఫ్ ఫుల్ తో విందు భోజనాలతో శిబిరాలు నడుపుతున్నారు. గత రెండు రోజులుగా పలు గ్రామాలలో రాజకీయ శిబిరాలు ప్రత్యేకంగా నిర్వహిస్తూ ఓటర్ల జాబితాను వెంట వేసుకొని అభ్యర్థులు ద్వారా ఫోన్లు తో శిబిరాలకు చేరుకుంటున్నారు. రాత్రి 12 గంటల వరకు గ్రూపు రాజకీయాలు అభ్యర్థులతో హేమాహేమీలు రాజకీయాలు చేస్తున్నారు. గ్రామాల్లో ఒకే కుటుంబంలో అన్నదమ్ములకు, అక్కా, చెల్లి ,బంధుమిత్రులకు వార్డు మరియు సర్పంచ్ అభ్యర్థులకు వలవేస్తూ రాజకీయ ఎత్తుగడలను నాయకులు కార్యకర్తలు చేస్తున్నారు .మరో విధంగా ప్రలోభాలకు కూడా గురిచేస్తున్నట్లు సమాచారం. గ్రామాల్లో ఇప్పటికే రెండు దపాలుగా ఇంటింటికి వ్యక్తిగతంగా అభ్యర్థులు మరో దప గ్రూపుల వారీగా ప్రచారానికి సిద్ధమయ్యారు ఓటర్ల జాబితాతో మందు నగదు పంపిణీకి కూడా సిద్ధమవుతున్నట్లు ప్రధాన పార్టీల్లో చర్చలు కొనసాగుతున్నవి జనరల్ అభ్యర్థుల స్థానంలో నగదు విపరీతంగా దార పోసేందుకు సిద్ధం కాగా ఎస్ టి, ఎస్ సి, బీసీ, స్థానాల్లో ఆర్థిక ఇబ్బందులు ఉన్నట్లు సమాచారం.

# బ్యాంకర్లు సహకరించాలి : కలెక్టర్



ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : జిల్లాలో అమలు చేస్తున్న వివిధ ఆర్థిక మద్దతు పథకాల లక్ష్య సాధనకు బ్యాంకర్లు సహకరించాలని కలెక్టర్ జితేష్ వి పాటిల్ సూచించారు. శనివారం ఐడిఓసి సమావేశ మందిరంలో డిసిసి, డిఎల్ఆర్‌సి సమీక్షా సమావేశంలో ఆయన బ్యాంకర్లు, జిల్లా శాఖాధికారులతో రుణాల పరోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత ఆర్థిక సం.లో ఏప్రిల్ సెప్టెంబర్ మధ్య వివిధ రంగాల్లో రుణాల విడుదల వివరాలు వెల్లడించారు. వ్యవసాయ, వ్యవసాయ అనుబంధ రంగాలకు రూ.3899.28 కోట్ల లక్ష్యానికి గానూ రూ.2138.26 కోట్లు, ఎంఎస్ఎంఇ రంగంలో రూ.847.80 కోట్ల లక్ష్యానికి గానూ రూ. 434.84 కోట్లు, విద్యా రుణాల్లో రూ.6.96 కోట్లు, హోసింగ్ రుణాల్లో రూ.10.84 కోట్లు, ఇతర రంగాల్లో రూ.35.09 కోట్లు మంజూరు చేసినట్లు పేర్కొన్నారు. మొత్తం లక్ష్యాల్లో 53.33 శాతం సాధించినట్లు తెలిపారు. రైతుల రుణ రెన్యువల్ పైఅవగాహన కల్పించి, వ్యవసాయ శాఖతో కలిసి బ్యాంకర్లు ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న ప్రతి పాదనలను వెంటనే పరిశీలించి మంజూరు చేయాలని ఆదేశించారు. స్వయం సహాయకసంఘాలు,లబ్ధిదారులు సకాలంలో బ్యాంకులకు చెల్లించే విధంగా శాఖలు పర్యవేక్షణ చేయాలని సూచించారు. జిల్లాలో మునగ సాగు చేపల పంపకం వంటి వాటిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఆధునిక పద్ధతుల్లో చేప పిల్లల పెంపకం ద్వారా ఆదాయాన్ని గడించవచ్చన్నారు. జిల్లాలో అభివృద్ధి పథకాలు సంపూర్ణంగా అమలు చేస్తే ఆర్థిక అసమానతలు తొలిగిపోతాయని చెప్పారు. ఈ సందర్భంగా చిన్నచిన్న కారణాలతో రుణ దరఖాస్తులను తిరస్కరించడం పట్ల కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. జిల్లా అభివృద్ధికి రుణాల మంజూరీ కీలకం అన్నారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, రిజర్వ్ బ్యాంకు అధికారి గౌతమి, ఎల్‌డిఎం రామిరెడ్డి, మెప్మా పిడి రాజేష్, పశుసంవర్ధక శాఖ అధికారి వెంకటేశ్వర్లు, అన్ని బ్యాంకుల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# హోంగార్డ్ ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయం : ఎస్‌పి

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : పోలీస్ శాఖలో హోంగార్డ్స్ ఆఫీసర్స్ పనితీరు ప్రశంసనీయమని ఎస్‌పి రోహిత్ రాజ్ అన్నారు. 63వ హోంగార్డ్ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్‌లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యాతిధిగా హాజరైన ఎస్‌పి శాంతి కపోతాన్ని ఎగురవేశారు. పోలీస్ శాఖలో భాగంగా పనిచేస్తున్న హోంగార్డ్స్ ఆఫీసర్స్ నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఎస్‌పి మాట్లాడుతూ పోలీసులతో సమానంగా నిరంతరం విధులు నిర్వహిస్తూ హోంగార్డ్ ఆఫీసర్స్ అందిస్తున్న సేవలు అమోఘం అన్నారు. వరదల సంభవించినప్పుడు, ఎన్నికల సమయంలో, రోజువారీ విధుల్లో అంకితభావంతో సేవలందిస్తున్నారని అన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో ప్రజలకు రక్షణ కల్పించడంతో బాధ్యతాయుతమైన సేవలు అందిచడంతో పాటు పొరుగు రాష్ట్రాలలో కూడా ఎన్నికల బందోబస్తులో అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వహిస్తున్నారని వారి సేవలను కొనియాడారు. నిత్యం క్రమశిక్షణతో మెలుగుతూ పోలీసు శాఖ ప్రతిష్టను మరింత పెంచేలా విధులు నిర్వర్తించాలని సూచించారు. హోంగార్డుల సంక్షేమానికి అన్ని వేళలా ముందుంటామని చెప్పారు. ఆరోగ్యాల పట్ల అంతా జాగ్రత్తలు తీసుకోవాలని, విధులు సమర్థవంతంగా నిర్వర్తించాలని సూచించారు. త్వరలో పదవీ విరమణ పొందుతున్న ఇద్దరు హోంగార్డు ఆఫీసర్స్‌కు,




హోంగార్డు రైజింగ్ డే సందర్భంగా ఏర్పాటు చేసిన క్రీడల్లో బహుమతులు సాధించిన వారికి బహుమతులు అందజేసి, అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన వారికి ప్రశంసాపత్రాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డిఎస్‌పి రెహమాన్, ఏఆర్ డిఎస్‌పి సత్యనారాయణతో పాటు సిఐలు శ్రీనివాస్, ప్రతాప్, కరుణాకర్, హోంగార్డ్ ఆర్‌ఐ నర్సింహారావు, వెల్ఫేర్ ఆర్‌ఐ కృష్ణారావు, అసిసోయేషన్ అధ్యక్షులు సత్యనారాయణ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమన్వయంతో ప్రతీ పంచాయతీని గెలుపించుకోవాలి

## తుంబూరు దయాకర్ రెడ్డి



ప్రజాపక్షం/నేలకొండపల్లి : పంచాయతీ ఎన్నికలలో పార్టీ నిబంధనలకు ఉల్లంఘించి తప్పు చేయాలని చూస్తే వేటు తప్పదని మంత్రి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయం ఇంచార్జీ తుంబూరు దయాకర్ రెడ్డి హెచ్చరించారు. మండల కేంద్రం లోని పార్టీ కార్యాలయం లో శనివారం నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు...పంచాయతీ ఎన్నికలలో పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని సూచించారు. అలా కాదని పార్టీ నిబంధనలకు వ్యతిరేకంగా పని చేస్తే ఎంతటి వారైనా సరే సహించేది లేదని హెచ్చరించారు. అంతా కలిసి సమన్వయంతో పని చేసి ప్రతీ పంచాయతీ ని గెలిపించుకోవాలని సూచించారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ ని గెలిపించుకుని.. అభివృద్ధి చేసుకుంటేరానున్న కాలంలోమున్సిపాలిటీ గా చేసుకుందామని అన్నారు. అభ్యర్థి పసుపులేటి శ్రీలత ను భారీ మెజార్టీతో గెలిపించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఇంచార్జీ రామూర్తి నాయక్, కోనాయిగూడెం అభ్యర్థి తిగుళ్ల భవాని, నాయకులు రాయపూడి నవీన్, బొందయ్య, వి.నాగేశ్వరరావు, వెంకన్న, జెర్రిపోతుల అంజిని, చెరుకూరి వీరభద్రం, మైశా శంకర్. జెర్రిపోతుల సత్యనారాయణ, కురాకుల నాగేశ్వరరావు, కడియాల నరేష్, వంగవీటి పవన్, మామిడి సుభద్ర, పాకనాటి కన్నారెడ్డి, మందడి నాగశ్రీను, తోట చలపతి, వుల్లోజిప్రభుదాసు, సురేష్; మునగంటి నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో మూడు పంచాయతీలు ఏకగ్రీవం

## ముగిసిన నామినేషన్ల ఉపసంహరణ

ప్రజాపక్షం/నేలకొండపల్లి: మండలంలోని 32 గ్రామపంచాయతీలలో మూడు పంచాయతీలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యాయి. ఆచార్లగూడెం సర్పంచ్ గా కొలికపొంగు ఉప్పలమ్మ, కట్టుకాచారం గ్రామ పంచాయతీ సర్పంచ్ గా బీ.సైదులు, అజయ్ తండా సర్పంచ్ గా తేజావత్ శివాజీ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శనివారం నిర్వహించిన నామినేషన్ల ఉపసంహరణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. కాంగ్రెస్ కు పలు చోట్ల వేసిన రెబల్స్ నామినేషన్లు ఉపసంహరించుకున్నారు. నేలకొండపల్లి మేజర్ పంచాయతీ లో రెండు వార్డులకు సమయం మించి పోవటంతో ఉపసంహరణ చేసుకోలేకపోయారు. ఏకగ్రీవం కోసం రామచంద్రాపురం, కోర్లట్లగూడెం చివర నిమిషం వరకు కొనసాగిన చర్చలు విఫలమైయ్యాయి. 29 గ్రామ పంచాయతీ ఎన్నికల



పోలింగ్ జరగనున్నది. ప్రశాంతంగా ఉపసంహరణ కార్యక్రమం ముగియటంతో అభ్యర్థులకు గుర్తులు కేటాయించారు. ఏకగ్రీవమైన పంచాయతీలలో తహశీల్దార్ వి.వెంకటేశ్వర్లు విచారణ చేపట్టారు.

# 4 పంచాయితీలు సిపిఐకి ఏకగ్రీవం

ప్రజాపక్షం/పాల్వంచ : మండలంలోని 36 పంచాయితీలకు గానూ 35 గ్రామపంచాయితీల్లో ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో సంఘం, బిక్కూ తండా, ఇల్లందులపాడు తండా, తవిశలగూడెం గ్రామ పంచాయితీల సర్పంచ్‌లు సిపిఐ బలపరిచిన అభ్యర్థులకు ఏకగ్రీవం అయ్యారు. దీంతో మండలంలో సిపిఐ బోణీ కొట్టినట్లు అయ్యింది.

# గంగుల నాచారం గ్రామపంచాయతీ ఏకగ్రీవం



ప్రజాపక్షం/వీస్మూరు : మండల పరిధిలోని గంగుల నాచారం గ్రామ పంచాయతీ ఏకగ్రీవంగా ఎన్నికయింది. ఆ పంచాయతీ నుంచి సర్పంచ్ స్థానానికి ఒకే ఒక్క నామినేషన్ దాఖలు అయ్యింది. దీంతో సర్పంచ్ స్థానానికి నామినేషన్ వేసిన మల్కం లక్ష్మి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు. దీంతోపాటు ఆ పంచాయతీలోని 8 వార్డులు కూడా ఒకే ఒక్క నామినేషన్ దాఖలు కావడంతో అవి కూడా ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారులు తెలిపారు.

# గొప్ప నాయకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్



ప్రజాపక్షం/ఇల్లందు: ప్రతి భారతీయుడు గర్వంగా చెప్పుకునే నాయకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని బిఆర్ఎస్ మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దిండిగల రాజేందర్ అన్నారు. శనివారం కొత్త బస్టాండ్ సెంటర్‌లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అంబేద్కర్ అన్నారు. ఆర్టికల్ 3 ద్వారా తెలంగాణ ఏర్పాటుకు సానుకూలత కల్పించిన మహానుభావుడు అన్నారు. ఈకార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు ఎస్ రంగనాథ్, పట్టణ ఉపాధ్యక్షులు అబ్దుల్ నబీ, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ అజ్మీర భావ్‌సింగ్, నాయకులు దేరంగుల పోశం, ఉపేందర్, వీరస్వామి, లలిత్ కుమార్, రవిగౌడ్, శ్రీను, మహేష్, ఇమ్రాన్, సర్దార్, గౌసియా, శ్రీకాంత్, శివ, మదాబి, శ్రీకాంత్, హరికృష్ణ, వైకుంఠం తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థల సేవలు అభినందనీయం



ప్రజాపక్షం/భద్రాచలం : అంధత్వ నివారణ, తలసేమియా, సికిల్సెల్ ఎనిమియా వ్యాధి నివారణకు స్వచ్ఛంద సంస్థలు చేస్తున్న సేవలు అభినందనీయం అని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం ఇఓ దామోదర్ రావు, డిసిహెచ్ఎస్ రవి బాబు అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధత్వ నివారణలోభాగంగా గిరిజన మారుమూల ప్రాంతాల్లో వైద్య సదుపాయం అందిచడం కోసం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ , మారుతీ నర్సింగ్ కాలేజీ, లయన్స్ క్లబ్ భద్రాచలం, జటాయువు, వికాస తరంగిణి, ఎస్ఆర్‌బి వాసవి అసోయేషన్ యుఎస్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవలు చాలా బాగున్నాయన్నారు. 190 గ్రామాలకు చెందిన 1625 మందికి కంటి ఆపరేషన్లు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. అనంతరం డా.ఎస్ఎల్ కాంతారావు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటిడిఏ పిఓ రాహుల్ సహకారంతో కంటి శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని రక్తనిధి కేంద్రానికి వర్తింపజేస్తూ చర్యలుతీసుకోవడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో జి రాజిరెడ్డి, కమలా రాజశేఖర్, నక్కా వెంకన్న, తిప్పన సిద్ధులు, చారుగుళ్ల శ్రీనివాస్ కురిచేటి రాము, శ్రీనివాస్, భూపతిరావు, వెంకటాచారి, సిద్దారెడ్డి, నర్సింహాచారి తదితరులు పాల్గొన్నారు.

# ప్యానల్ గెలుపు కోరుతూ ఎంఎల్‌సి ప్రచారం



ప్రజాపక్షం/భద్రాచలం : భద్రాచలం గ్రామపంచాయితీ ఎన్నికల్లో సిపిఎం, గోండ్వాన దండకారణ్య పార్టీ, ఆదివాసీ జేఏసి మద్దతుతో బిఆర్ఎస్ బలపరుస్తున్న సర్పంచ్ అభ్యర్థి మానే రామకృష్ణ, ఈ కూటమి వార్డు సభ్యుల విజయాన్ని కోరుతూ పట్టణంలోని 15,17 వార్డుల్లో ఎంఎల్‌సి తాతా మధు ప్రచారా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికీ తిరిగి ఓట్లు అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భద్రాచలం గ్రామపంచాయితీ సర్పంచ్‌గా అన్ని అర్హతలు ఉన్న మానె రామకృష్ణ గెలిచి తీరుతారని జోష్యం చెప్పారు. ప్రజలకు సేవచేసే వారికి ప్రజలే గెలిపించుకోవాలని, ఆనాటి బిఆర్ఎస్ అమలు చేసిన సంక్షేమ పథకాలు ప్రజలకు ఎంత ఉపకరించాయో అయన గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ పాలన ఎంత అస్తవ్యస్తంగా ఉందో ప్రజలందరికీ తెలుసన్నారు. ఈనెల 11న జరిగే గ్రామపంచాయితీ ఎన్నికల్లో భారీ మెజార్టీతో బిఆర్ఎస్ బలపరిచిన కూటమిని గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అభ్యర్థి మానె రామకృష్ణ, స్థానిక నాయకులువార్డు సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

ప్రజాపక్షం/సత్తుపల్లి: పట్టణంలోని పోస్టాఫీస్ ఎదురుగా గల డా.బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద శనివారం అంబేద్కర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా ఎమ్మెల్యే దంపతులు అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఎమ్మెల్యే మా ట్లాడుతూ ప్రపంచం గర్వించదగిన ప్రముఖులలో ముఖ్యుడు డా.బిఆర్ అంబే ద్కర్ అని కొనియాడారు. కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నా యకులు, సత్తుపల్లి పట్టణ, గ్రామ, యూత్ ,ఎన్. ఎస్. యూ.ఐ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

-పలు గ్రామ పంచాయతీలలో దండి సురేష్ విస్తృత ప్రచారం





**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** గ్రామాభివృద్ధి, నిజాయితీతో కూడిన పాలన కోసం సిపిఐ, సిపిఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. శనివారం రఘునాథపాలెం మండలంలోని పంగిడి, చిమ్మపుడి, ఈర్లపుడి తదితర గ్రామాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇంటింటికి తిరిగి సిపిఐ, సిపిఐ బలపర్చిన అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో జరిగిన ప్రచార కార్యక్రమంలో దండి సురేష్ మాట్లాడుతూ అభివృద్ధే ధ్యేయంగా సిపిఐ కృషి చేస్తుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో గ్రామాలు అభివృద్ధి చెందాలంటే నిజాయితీపరులను, అభివృద్ధి కాముకులను ఎన్నికల్లో గెలిపించాలన్నారు. ప్రభుత్వంపై పోరాడి నిధులు సాధించడంతో పాటు నిష్పక్షపాతంగా సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయాలని అందుకు సిపిఐ అభ్యర్థులు సమర్థులని సురేష్ తెలిపారు. పంగిడి గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూక్యా పోలి జామ్లా ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ పర్యటన కార్యక్రమంలో ఖమ్మం నియోజక వర్గ కార్యదర్శి ఎస్కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు సలాం, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, పీట్ల కృష్ణమూర్తి, బానోత్ వీరన్న, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌లో రెబల్స్.. బుజ్జగిస్తున్న నేతలు..!



**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని పలు గ్రామాలలో స్థానిక సమరం ప్రారంభంతో నామినేషన్ ప్రక్రియ జరుగుతుండడంతో మండల పరిధిలోని పలు గ్రామాలలో కాంగ్రెస్‌లో సర్పంచ్ అభ్యర్థుల నుండి ఒకే పార్టీలో పోటాపోటీగా నామినేషన్ ప్రక్రియ ఒకే పార్టీలో ఇద్దరు వేస్తుండటంతో బుజ్జగింపులు ప్రక్రియ కొనసాగుతుంది. కొన్ని గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నుంచి హెచ్చరికలు జారీ చేయడం మరికొన్ని గ్రామాలలో రాబోయే ఎంపీటీసీ ఎంపీపీ జడ్పిటిసి ఎన్నికలలో పదవులు అందిస్తామని తెలియ పరచడంతో అనేక విధాలుగా పదవులు అందిస్తామని పలు గ్రామాలలో అధిష్టానం బుజ్జగింపులు ప్రారంభించింది. అయినా కూడా కొందరు వినకపోవడంతో నామినేషన్ ప్రక్రియ లో పాల్గొని నామినేషన్ వేస్తున్నారు. ఈ విషయమై అధిష్టానానికి తెలియజేసిన వాటిల్లో చర్యలు తీసుకునే అవకాశం ఉందని చర్చలు కొనసాగుతున్నవి. మండల పరిధిలోని పేరువంచ, మర్లపాడు తదితర గ్రామాలలో తలనొప్పిగా అధికార పార్టీకి మారింది. అసలు అభ్యర్థులు ఎవరో రెండు రోజుల్లో తేలనుంది. ఎవరికి వారే గ్రూపు పంచాయతీలు నిర్వహిస్తూ తామంటే తాము బరిలో ఉండేందుకు నామినేషన్ ప్రక్రియ, చర్చలు బలాబలాలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. తాము నమ్ముకున్న నాయకునికి ఓటేస్తామంటూ గ్రూపు రాజకీయాలు గ్రామాల్లో నడుస్తున్నవి. మండల పరిధిలోని పలు గ్రామాలలో విభేదాలు ఒకే పార్టీలో ఉన్న కలిసి ప్రచారం చేస్తారా లేదా అనే సందేహంలో ఉన్నారు. మరో కొన్ని గ్రామాలలో నామినేషన్ ప్రక్రియకు ఇటువంటి విషయంలో ఉన్నారు. నిన్న మొన్నటికి అభ్యర్థిత్వం కోసం నిలబడే వారు లేక నేడు నామినేషన్ వేసిన వారిని రెబల్స్ను బుజ్జగింపులు తీవ్ర ప్రయత్నం కొనసాగుతుంది. అధిష్టానానికి తలనొప్పిగా మారింది. మరికొన్ని గ్రామాలలో ప్రధాన పార్టీల మధ్య అంతర్గతంగా పొత్తులు నడుస్తున్నట్లు సమాచారం. మరో కొన్ని గ్రామాలలో కోటరి సమాచారం కోసం వ్యక్తుల ఉంచినట్లు సమాచారం కొనసాగుతుంది. ఇరువురు పార్టీల్లో ఎత్తుకు పై ఎత్తు ప్రణాళికలు సిద్ధం చేసుకున్నట్లు ఒకరినొకరు ఒకరినొకరు చర్చించుకుంటున్నారు. చివరికి 17 తేదీన జరిగే ఎన్నికలలో అభ్యర్థుల జాతకం తేలనుంది.

# గ్రామాల్లో సైబర్ క్రైమ్ పోలీసులు మోహరింపు

**ప్రజాపక్షం/కల్లూరుః** కల్లూరు మండల పరిధిలోని లింగాల, ఎర్ర బోయినపల్లి గ్రామాలలో సైబర్ క్రైమ్ పోలీసులు మోహరించినట్లు తెలియ వచ్చింది. సైబర్ క్రైమ్ లో లలో నిందితులైన పోటు ప్రవీణ్, ప్రకాష్ లకోసం మోహరించినట్లు తెలియ వచ్చింది. ప్రధాన నిందితులు గ్రామానికి చెందిన కావడంతో వారి కోసం రెండు గ్రామాలలో సైబర్ క్రైమ్ పోలీసులు రెండు రోజుల నుంచి మొహరించారు. పోటు ప్రవీణ్ ప్రకాష్ వారి బంధువులు దశదిన రోజున నాలుగో తేదీన రోజు కాగానే అరెస్టు అవుతానని జామీను ఇచ్చి స్టేషన్ బెయిల్ పై బయటకు రాగా ఐదో తేదీన అరెస్టు అవుతానని అరెస్టు కాకుండా పరారు కావడంతో జామీను ఉన్నవారిని అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. గతంలో వీరికి సహకరించిన వారిని వీరికి సంబంధించిన ఆస్తులు ఎలా వచ్చాయి అనే విషయంపై ప్రవీణ్ ప్రకాష్ లకు ప్రత్యక్షంగా పరోక్షంగా సహకరించిన వారి పూర్తి వివరాలను సేకరించినట్లు సమాచారం తెలియ వచ్చింది. ఎర్ర బోయిన పల్లిలో ఒక ప్రధాన పార్టీకి నాయకత్వం వహిస్తున్న ఈ కుటుంబం సైబర్ క్రైమ్ లో ప్రధాన నిందితులుగా ఉన్న వీరి కుటుంబం పై ప్రత్యేకంగా ప్రజలు చర్చించుకుంటున్నారు. ఈ సమయంలో ఈ కుటుంబం ప్రస్తుతం చిక్కుల్లో పడింది. రాజకీయపరంగా కూడా వెనుకబాటుతనం పడుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు. గ్రామపంచాయతీ ఎన్నికలలో ఆ కుటుంబం తరఫున ఒక ప్రధాన పార్టీ మద్దతుతో నామినేషన్ వేసి బరిలో ఉన్నారు. అదేవిధంగా కల్లూరు మండలం లింగాలకు చెందిన ఏపూరి గణేష్ ను కూడా సమాచారం. దీంతోపాటు ఈ రెండు గ్రామాలలో ఎవరెవరితో సంబంధాలు పెట్టుకున్నారు. అనే సమాచారాన్ని కూడా తీసుకున్నట్లు తెలియ వచ్చింది.

# సైబర్‌నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, డిజిటల్ అరెస్ట్‌లు నమ్మవద్దని ఖమ్మం టౌన్ ఏసిపి ఎస్‌వి రమణమూర్తి అన్నారు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో ఆధ్వర్యంలో ప్రారంభమైన 'ఫ్రాడ్ కా ఫుల్ స్టాప్' పేరుతో నిర్వహిస్తున్న సైబర్ క్రైమ్‌ల పై నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో భాగంగా శనివారం ఖమ్మం ఆర్టీసి బస్టాండ్‌లో ప్రయాణికులకు సైబర్ నేరాలపై ఆయన అవగాహన కల్పించారు. ఈ సంర్భంగా ఏసిపి రమణమూర్తి మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారాన్ని, బ్యాంక్ వివరాలు, పాస్‌వార్డులు, ఓటిపిలు ఎవరితోను పంచుకోవద్దన్నారు. వాట్సప్ తదితర సోషల్ మీడియా, మెసెజ్‌ల ద్వారా వచ్చే అపరిచిత లింక్‌లను ఓపెన్ చేయవద్దని సూచించారు. ఫోన్ ద్వారా వచ్చిన ఎటాచ్‌మెంట్లను సైతం క్లిక్ చేయవద్దన్నారు. ఎవరైనా ఫోన్ చేసి డిజిటల్ అరెస్ట్ అయ్యారని విడుదల చెయ్యాలంటే నగదు పంపాలని ఫేక్ కాల్ చేసినా బెదిరింపులకు పాల్పడిన వాటిని నమ్మవద్దన్నారు. వెంటనే సమాచారాన్ని స్థానిక పోలీసులకు, సైబర్‌క్రైమ్ వారికి సమాచారం ఇవ్వాలని ప్రయాణికులకు విజ్ఞాప్తి చేశారు.

# జిల్లాలో విస్తృతంగా తనిఖీలు



**ప్రజాపక్షం/ఖమ్మం క్రైం :** బాబ్రీ మసీదు కూల్చివేత రోజైన డిసెంబర్ ఆరో తేదిని బ్లాక్‌డేగా నిర్వహిస్తున్న నేపథ్యంలో పోలీసు కమిషనర్ సునిల్‌దత్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తాంగా తనిఖీలు ముమ్మరం చేసి భద్రత కట్టుదిట్టం చేశారు. అడిషనల్ డిసిపి లా అండ్ ఆడర్ ప్రసాద్‌రావు ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్, బస్టాండ్, హోటళ్లు, రద్ది ప్రదేశాలు, షాపింగ్‌మాల్స్‌లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. దేవాలయాలు, చరిత్రక కట్టడాల వద్ద పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎలాంటి వదంతులు నమ్మవద్దని ప్రజలకు సూచించారు. అనుమానిత వ్యక్తులు, సామాజిక మాధ్యమాల్లో పుకార్లు వ్యాప్తి చేసేవారిపై నిఘాపెట్టామన్నారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా, అవాంఛనీయ సంఘటనలు తావులేకుండా ముందస్తు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.

# అభివృద్ధిని చూసి ఓటేయండి



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామంలో జరిగిన అభివృద్ధిని చూసి ఓటేయాలని సర్పంచ్ అభ్యర్థి కుతుంబాక నరేష్ ఓటర్లను కోరారు. శనివారం మండల పరిధిలోని వి. వెంకటాయపాలెం గ్రామంలో సర్పంచ్ అభ్యర్థిగా బిఆర్ఎస్ తరుపున పోటీ చేస్తున్న కుతుంబాక నరేష్ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వి. వెంకటాయపాలెం అన్ని రంగాలలో అభివృద్ధి చెందిందన్నారు. అన్ని రహదారులను సిసి రోడ్లుగా తీర్చిదిద్దినట్లు తెలిపారు. ఆరోగ్య ఉప కేంద్రానికి నూతన భవనంతో పాటు ప్రధాన రహదారిని విస్తరించి డివైడర్, సెంట్రల్ లైటింగ్‌ను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అభివృద్ధిని చూసి ఓటేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో నాయకులు తొలపనూరి దానయ్య, కూరాకుల సత్యం, అనంగుల కోటేశ్వరరావు, ఆనందరావు తదితరులు పాల్గొన్నారు.

# సుపరిపాలనకు కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించండి



**ప్రజాపక్షం/ రఘునాథపాలెం :** గ్రామ పంచాయతీల్లో సుపరిపాలన కోసం కాంగ్రెస్ తరుపున పోటీ చేస్తున్న అభ్యర్థులను గెలిపించాలని జిల్లా కాంగ్రెస్ నాయకులు తుమ్మల యుగంధర్ తెలిపారు. శనివారం గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారంలో భాగంగా తుమ్మల యుగంధర్ మండలంలోని చింతగుర్తి, గణేశ్వరం, వేపకుంట్ల గ్రామాల్లో పర్యటించారు. కాంగ్రెస్ తరుపున సర్పంచ్ అభ్యర్థులుగా పోటీ చేస్తున్న తమ్మిని ప్రియాంక, చల్లగుండ్ల శ్రీవిద్య, భూక్యా నాగేశ్వరరావు ల విజయాన్ని కాంక్షిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా యుగంధర్ మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో కృషి చేస్తుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మానుకొండ రాధాకిషోర్, ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేడ్కర్ వర్ధంతి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** సమానత్వం, న్యాయం కోసం పోరాడిన యోధుడు డా॥ బిఆర్ అంబేడ్కర్ అని కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ తెలిపారు. అంబేడ్కర్ 69వ వర్ధంతిని పురస్కరించుకుని కాంగ్రెస్ జిల్లా కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో డా॥ బిఆర్ అంబేడ్కర్ వర్ధంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్ర పటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నూతి సత్యనారాయణ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు దేశంలో రక్షణ కల్పించిన మహనీయుడు అంబేడ్కర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ ఛైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్‌సి పోట్ల నాగేశ్వరరావు, మాజీ ఎంఎల్ఎ కొండబాల కోటేశ్వరరావు, ఖమ్మం నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, మాజీ జిల్లా అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, వడ్డెబోయిన నర్సింహారావు, బాల గంగాధర్ తిలక్, పలువురు కార్పొరేటర్లు, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం అంబేద్కర్ దేశానికి అందించిన గొప్ప వరం



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** రాజ్యాంగంను అంబేద్కర్ దేశానికి అందించిన గొప్ప వరమని వివిధ పార్టీల నాయకులు పేర్కొన్నారు. మండలంలోని బైరవునిపల్లి లో కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థి గుండపనేని లక్ష్మణరావు శనివారం అంబేద్కర్ వర్ధంతి ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రతీ ఒక్కరి హక్కుల భద్రత కు పునాది అన్నారు. రాజ్యాంగంలోని ప్రతీ అక్షరం సామాజిక న్యాయానికి ఇచ్చిన గ్యారంటీ అన్నారు. అంబేద్కర్ చూపిన ప్రతీ మార్గం నేటి తరం కు ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కనకబండి సీతారాములు, పెద్దపాక వెంకట్, పెద్దపాక వేంకటేశ్వరరావు, మరికంటి రమేష్,గండు సైదులు, బాలిన కృష్ణంరాజు, కుంచెం బిక్షం తదితరులు పాల్గొన్నారు. నేలకొండపల్లి లో జరిగిన కార్యక్రమంలో నేలకొండపల్లి మేజర్ పంచాయతీ అభ్యర్థి పసుపులేటి శ్రీలత, వివిధ పార్టీల నాయకులు, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వికాసం పాఠశాలలో క్రీడా సామగ్రి అందజేత



**ప్రజాపక్షం/భద్రాచలం :** పట్టణంలోని వికాసం పాఠశాల్లో ఐటిడిఏ పిఓ బి రాహుల్ క్రీడా సామాగ్రిని అందిజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుతో పాటు వారికి నచ్చిన క్రీడల్లో నిష్ణాతులను చేయాలని తలంపుతో రూ.60 వేల విలువ గల క్రీడా సామాగ్రిని అందించినట్లు చెప్పారు. 2020 సం.లో న్యూఢిల్లీ మోటా సంస్థ ద్వారా వికాసం స్కూల్ భద్రాచలంలో స్థాపించారని, ఈ సమయంలో కరోనా ఉండటంతో 2022 ఏప్రిల్ మాసంలో ప్రారంభమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని ఐటిడిఏల ద్వారా నడబడుతున్న ఏ ఒక్క వికాసం పాఠశాల్లో కూడా ఐటిడిఏ తరుపున ఆటవస్తువులు ఇవ్వలేదని, ప్రధానంగా టేపథానంగా టెన్నీస్ క్రీడా సెట్టు రూ.46 వేల ఖర్చుతో కొనుగోలు చేసి ఇచ్చామన్నారు. పాఠశాలల్లో 60 మంది చదువుతున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ అరుణకుమారి, ప్రియాంక, కృష్ణవేణి, అరుణ, టీచర్లు తదితరులు పాల్గొన్నారు.